తీన్మార్
తెలుగు దినపత్రిక

# మిలిటరీ ఆపరేషన్ రీతిలో దాడి

ప్రపంచంలోనే ప్రజాస్వామ్యంకు మాతృక, అతిపెద్ద ప్రజాస్వామ్యంగా చెప్పుకొనే మనం ‌ఋప్రజాస్వామ్య దేవాలయం'గా భావించే పార్లమెంట్ లో ఉగ్రదాడి తరహాలో దాడి జరగడం దేశ ప్రజల అందరికి సిగ్గుచేటు. మన భద్రతా, నిఘా వ్యవస్థల నిర్లిప్తతను ఈ ఉదంతం వెల్లడి చేస్తుంది. 140 కోట్ల మంది ప్రజల సార్వభౌమత్వ అధికారంకు కేంద్రంగా భావించే వ్యవస్థపై దాడి జరగడం దిగ్భ్రాంతికరమైన అంశం. పైగా, సరిగ్గా 22 ఏళ్ల క్రితం పార్లమెంట్ జరిగిన ఉగ్రదాడిలో అమరులకు ఉపరాష్ట్రపతి జగదేవ్ జక్కర్, ప్రధాని నరేంద్ర మోదీ తదితరులు నివాళులు అర్పించిన కొద్దిసేపటికే ఈ దుర్ఘటన జరగడం అనూహ్యం. దాడి జరిగిన తీరు చూస్తుంటే ఇదొక్క ఋమిలిటరీ ఆపరేషన్' మాదిరిగా జరిగిందని ఓ సీనియర్ మాజీ సైనికాధికారి చెప్పారు. సాధారణంగా వీధులలో జరిగే నిరసన ఆందోళనల సందర్భంగా అవివేకంతో అప్పటికప్పుడు జరిపిన తుంటరి దాడి వంటిది కాదు. సంవత్సరంకు పైగా సన్నాహాలు చేస్తూ, అధికార పార్టీకి చెందిన ఎంపీ నుండే పాస్ లు పొంది, ఎంతో వ్యూహాత్మకంగా జరిపిన దాడి. ఇది చేసిన బృందానికి భద్రతా విధానం, దానిలో లొసుగుల పట్ల పూర్తి అవగాహన ఉన్నట్లు స్పష్టమవుతుంది. లోక్ సభ ఛాంబర్ లోకి 15 అడుగులు దూకేందుకు వారు తగు శిక్షణ పొంది ఉండాలి. బయట నినాదాలు చేసేవారికి, లోపల దుశ్చర్యకు పాల్పడేవారికి మధ్య నెలకొన్న సమన్వయం కూడా మిలిటరీ ఖచ్చితత్వంను వెల్లడి చేస్తుంది. అనుకున్న ప్లాన్ ఎ విఫలమైతే ప్లాన్ బి తో కూడా ఉన్నట్లు పోలీస్ దర్యాప్తు వెల్లడి చేసింది. మీడియాలో ప్రచారం జరుగుతున్నట్లు కేవలం రాజకీయ అంశాలపై నిరసనలు తెలిపేందుకు చేసిన సాధారణ ఆందోళన కానేకాదు.

దేశంలోనే కాకుండా ప్రపంచంలోనే అత్యంత భద్రతా వలయం గల భవనంలో ఇటువంటి దుశ్యర్యకు పాల్పడ్డారంటే మన భద్రతా, నిఘా వ్యవస్థల వైఫల్యాన్ని స్పష్టం చేస్తుంది. భద్రతా వైఫల్యాలను గుర్తించే ప్రయత్నం చేయకుండా దాడికి పాల్పడిన వారి రాజకీయ నేపధ్యాలపై ఎక్కువగా చర్చ జరిపే ప్రయత్నం చేయడం, పార్లమెంట్ సెక్యూరిటీలో కొద్దిమందిని సస్పెండ్ చేయడం చూస్తుంటే వైఫల్యంకు బాధ్యత వహించాల్సిన కీలక వ్యక్తుల నుండి దృష్టి మళ్లించే ప్రయత్నం జరుగుతున్నట్లు స్పష్టం అవుతుంది. నూతన పార్లమెంట్ భవనంను కొద్దీ నెలల ముందు ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభిస్తూ ఇక్కడ అత్యున్నతమైన భద్రతా ఏర్పాట్లు ఉన్నట్లు తెలిపారు. గ్యాలరీలో నుండి ఛాంబర్ లోకి తేలికంగా దూకే సౌలభ్యం ఉన్నదంటే భద్రతా అంశాలలో తీవ్రమైన లోపాలు నెలకొన్నట్లు భావించాల్సి ఉంటుంది. ప్రస్తుత దాడి జరిగేందుకు మూడు రోజుల ముందు ఆర్టికల్ 370 రద్దు గురించి సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వగానే ఆ విధంగా తీర్పు ఇవ్వడం తమ ప్రభుత్వం సాధించిన ఘనవిజయం అన్నలంటూ క్షణాలలో స్పందనలు తెలియచేస్తూ, 2024 ఎన్నికలకు కీలక ప్రచార అస్త్రంగా మలచుకొని ప్రయత్నాలు ప్రారంభించిన ప్రధాని, హెూమ్ మంత్రి వంటి వారు ఇటువంటి దారుణమైన అవమానకర దాడి గురించి మౌనం వహించడం విస్మయం కలిగిస్తుంది. ఈ దాడి పట్ల పార్లమెంట్ లో అన్ని పార్టీల వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కేవలం అసలేమీ జరిగిందో అనే విషయమై ప్రధాని, హెూమ్ మంత్రుల నుండి ప్రకటనలు కరోతు, దుర్ఘటనపై చర్చ జరగాలని పట్టుబట్టిన ప్రతిపక్ష సభ్యులను సభల నుండి బహిష్కరిస్తూ ప్రభుత్వం స్పందించడం గమనిస్తుంటే తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునే ప్రయ్నతాలు చేస్తున్నట్లు వెల్లడి అవుతుంది. దాడి గురించి టివి ఛానల్స్ లో మాట్లాడుతూ పార్లమెంట్ కు హెూమ్ మంత్రి మొఖం చాటేయడం విస్మయం కలిగిస్తుంది. ఈ దుర్ఘటన జరగగానే సిఆర్ పిఎఫ్ డైరెక్టర్ జనరల్ నేతృత్వంలో ఓ దర్యాప్తు బృందాన్ని హెూమ్ మంత్రిత్వశాఖ ఏర్పాటు చేసింది. 22 ఏళ్ళ క్రితం కూడా అటువంటి ఓ బృందాన్ని ఏర్పాటు చేయడం, ఆ బృందం సిఫార్సుల మేరకు పార్లమెంట్ భద్రతలో అనేక మార్పులు చేయడం జరిగింది. ఇప్పుడు కూడా మరికొన్ని మార్పులు చేయవచ్చు. అయితే, మన భద్రతా, నిఘా వ్యవస్థలలో వైఫల్యాలకు ఎవ్వరూ బాధ్యత వహించరా? వాజపేయి మంత్రివర్గంలో నాటి హెూమ్ మంత్రి ఎల్ కె అద్వానీని ఋఅపర సర్దార్ పటేల్' అంటూ ప్రచారం చేసుకున్నారు. వాస్తవానికి గత 50 ఏళ్లలో దేశంలోని హెూమ్ మంత్రుల అందరిలో ఋఅత్యంత విఫలమైన హెూమ్ మంత్రి' ఆయనే అని చెప్పవచ్చు. అంతకన్నా దారుణమైన అపఖ్యాతి యుపిఎ హయాంలోని శివరాజ్ పాటిల్ కు దక్కుతుంది. ముంబై ఉగ్రదాడిలో ప్రాణనష్టం ఎక్కువగా ఉండేందుకు ఆయనే బాద్యుడు. ఢిల్లీలోని అత్యున్నత భద్రతాధికారులు వెంటనే స్పందించి ఉగ్రవాదులను మట్టుపెట్టేందుకు అప్పటికప్పుడు ఓ ప్రత్యేక విమానంలో కమాండోలను పంపారు. అయితే, భద్రతా నియమాలను ఉల్లంఘిస్తూ ఆ విమానంలో తాను కూడా వస్తానని అంటూ వేచి ఉండమని శివరాజ్ పాటిల్ వారు ఆలస్యంగా బయలుదేరేందుకు కారణమయ్యారు. తీరా ముంబై విమానాశ్రయంకు అర్ధరాత్రి చేరుకోగా ప్రోటోకాల్ ప్రకారం తనకు స్వాగతం పలికేందుకు మహారాష్ట్ర మంత్రులు ఎవ్వరూ రాలేదు అంటూ వారు వచ్చేవరకు రెండు గంటల పాటు విమానం నుండి ఎవ్వరిని దిగనీయలేదు. హెూమ్ మంత్రి ఆ విమానంలో లేకపోతే కమెండోలు రాత్రి 12 గంటలకన్నా ముందే తాజ్ హెూటల్ కు చేరుకొని చాలామంది ప్రాణాలు కాపాడి ఉండేవారు. ఇక, హెూమ్ మంత్రిగా అమిత్ షా ప్రధానమంత్రి నేతృత్వం లో పనిచేసే కేంద్ర దర్యాప్తు సంస్థలను ఉపయోగించుకొని రాజకీయ ప్రత్యర్ధులపై దాడులు జరపడంలో ఆరితేరారు గాని, భద్రతా వ్యవహారాలపై ఆయనకు పట్టుకున్నట్లు కనబడటం లేదు. ఆయన హెూమ్ మంత్రి అయిన కొత్తలోనే ఢిల్లీలో మూడు రోజుల పాటు అల్లర్లు చెలరేగి, పోలీసులు తమ ముందే విధ్వంసాలు జరుగుతున్నా, ప్రైవేట్ వ్యక్తులు కాల్పులు జరుపుతున్నా మౌనంగా ఉండిపోయిన అవమానకరమైన దృశ్యం చూసాము. కళ్ళముందు అల్లర్లు జరుగుతుంటే తుపాకీ ఉపయోగించని పొలిసు అధికారులు ఘోరమైన నేరంకు పాల్పడినట్లు కాగలదు. ఇక మణిపూర్ లో జరుగుతున్న మారణహెూమం విషయంలో సహితం భద్రతా వైఫల్యాలను స్పష్టం చేస్తుంది. కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకువస్తున్న క్రిమినల్ న్యాయ చట్టాల గురించి ప్రకటన చేస్తూ బ్రిటిష్ అణచివేతకు చిహ్నంగా మిగిలిన ఋరాజ ద్రోహం' చట్టాన్ని తొలగిస్తున్నట్లు అమిత్ షా ప్రకటించారు. అయితే, ఆ చట్టాన్ని ప్రస్తుత ప్రభుత్వం ఉపయోగించినంత విశృంఖలంగా స్వాతంత్ర్యం అనంతరం ఎప్పుడూ ఉపయోగించలేదు.

# ఆటో డ్రైవర్ల నిరసన తక్షణమే ప్రభుత్వం భరోసా ఇవ్వాలి

– "నేరేడుచర్ల, గరిడేపల్లి, పాలకవీడు ఆటో డ్రైవర్ల నిరసన"





నేరేడుచర్ల, డిసెంబర్ 18(తీన్మార్ న్యూస్): తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకం ఫ్రీ బస్సు పథకం వల్ల ఆటో డ్రైవర్లు రోడ్డున పడ్డారు. నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో ఆటో డ్రైవర్స్ నిరసన ర్యాలీ నిర్వహించి అనంతరం ధర్నా నిర్వహించారు. పలువురు మాట్లాడుతూ నెలకు 15000 ఇచ్చి ప్రభుత్వం పోలీసుల వేధింపు నివారించాలని, వారిని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ధర్నా చేసారు. ఆటో డ్రైవర్లకు మద్దతుగా బీఎస్పీ పార్టీ నియోజకవర్గ నాయకుడు రాపోల్ నవీన్, సిఐటియు ఆఫీజ్ సంఘీభావన తెలుపుతూ హుజూర్నగర్ రోడ్డు లింగాల శ్రావణ్ కుమార్ సెక్యూరిటీ పల్లె శాంతయ్య జానపాడు రోడ్డు సంజీవరెడ్డి మిర్యాలగూడ రోడ్డు ఎస్కే మీరా, మిర్యాలగూడ రోడ్ కాశి అన్ని పెద్ద ఆటోల అధ్యక్షులు నేరేడుచర్ల మండల లోకల్ ఆటో అధ్యక్షుడు అజీమ్ రవి పవన్, శంకర్, సైదులు, శివ, వెంకటేశ్వర్లు, ఎస్కే షరీఫ్, జొన్నలగడ్డ వెంకన్న, సురేష్, మట్టయ్య, సుధాకర్, అల్లా చారి శీను, నరేష్, వెంకటేశ్వర్లు మల్లయ్య, కుర్రి శీను, వీరస్వామి, సైదులు, బిక్షం, మిగతా సభ్యులు పాల్గొన్నారు. పాల్గొని మూడు మండలాల ఆటో డ్రైవర్లకు వెంటనే న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# అధికారుల నిర్లక్ష్యం

ప్రభుత్వం మారిన మారని ఫోటోలు




పెబ్బేరు, డిసెంబర్ 18(తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 15 రోజులు గడుస్తున్న అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. అధికారుల నిర్లక్ష్యంతో రైతు వేదిక భవనాలపై మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఫోటోలు ఇంకా దర్శనమిస్తున్నాయి. ఇప్పుడు వచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అని అధికారులకు తెలియనట్లు లేదని ప్రజలు విమర్శలు గుప్పిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు నిద్రమత్తు వదలాలని తెలియజేస్తున్నారు.

# క్రాంతినికేతన్ స్వచ్ఛంద సంస్థఆధ్వర్యంలో పుస్తకాల పంపిణీ



నేరేడుచర్ల, డిసెంబర్ 18(తీన్మార్ న్యూస్): కాంత్రిక స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సోమవారం నాడు నేరేడుచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పదివేల రూపాయల విలువగల ఐఐటి, నీట్ పుస్తకాలను కళాశాల లైబ్రరీకి క్రాంతినికేతన్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు, పెంచికలదిన్నె మాజీ సర్పంచ్ సుంకర క్రాంతి కుమార్ అందజేశారు. ప్రభుత్వ కళాశాల విద్యార్థులు సైతం అత్యున్నతమైన చదువులు చదివేందుకు ఉపయోగపడే ఐఐటి, జేఈఈ, నీట్ లాంటి పోటీ పరీక్షలకు హాజరై విజయం సాధించే విద్యార్థులు ఉన్నారని విలువైన పుస్తకాలు కొనుక్కోలేని పరిస్థితులు ఇబ్బందులు కలగకుండా లైబ్రరీలో అందుబాటులో ఉంచితే విద్యార్థులు ఎవరైనా వాటిని వినియోగించుకోనటానికి వీలవుతుందన్న ఉద్దేశంతో కళాశాల అధ్యాపకులు అడిగిన మేరకు కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మణ్ కు పుస్తకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కొప్పు రామకృష్ణ గౌడ్, కళాశాల అధ్యాపక బృందం విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డిని సన్మానించిన పిఎసిఎస్ చైర్మన్ మల్లేష్ గౌడ్



ఆలేరు, డిసెంబర్ 18(తీన్మార్ న్యూస్): సహకార రంగంలో చేసిన విశేష కృషికిగాను నల్గొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి జాతీయ ఉత్తమ సహకార బ్యాంకు అధ్యక్షుడిగా ఎంపికైన సందర్భంగా సోమవారం ఆలేరు పిఎసిఎస్ చైర్మన్ మొగుల గాని మల్లేష్ గౌడ్ గొంగిడి మహేందర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా సన్మానించారు. వారి వెంట బిఆర్ఎస్ నాయకులు బోడ విజయ్, తదితరులు ఉన్నారు.

# అక్రమంగా, అన్యక్రాంతంగా దళితుల భూమిని లాక్కోవడం తగదు

– మాల మహానాడు నాయకులు



దేవరకొండ, డిసెంబర్ 18(తీన్మార్ న్యూస్): నల్లగొండ జిల్లా, దేవరకొండ నియోజకవర్గం, కొండమల్లేపల్లి మండలం, గుమ్మడవెల్లి గ్రామంలో దళితులకు చెందవలసిన భూమిని ఇతరులు అన్యాక్రాంతంగా రిజిస్ట్రేషన్ చేయించుకుని దళితుల భూమిని లాక్కునే ప్రయత్నం జరుగుతుందని గత వారం రోజులుగా ఆ దళిత కుటుంబాలు టెంట్ వేసుకొని నిరసన చేపడుతున్నటువంటి విషయాన్ని తెలుసుకున్న దేవరకొండ డివిజన్ మాలమహానాడు నాయకులు సోమవారం నాడు నిరసన కొనసాగిస్తున్న వారి వద్దకు వెళ్లి ఆ భూమి విషయాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాల మహానాడు దేవరకొండ డివిజన్ అధ్యక్షులు యేకుల సురేష్, డివిజన్ ప్రధాన కార్యదర్శి మేడ సైదులు, నియోజకవర్గ అధ్యక్షులు చంద్రమౌళి మాట్లాడుతూ గుమ్మడవెల్లి గ్రామ శివారులోని సర్వేనెంబర్ 78 లో గల 6 ఎకరాల 1 గుంట, సర్వేనెంబర్ 79 లో 10 గుంటలు మొత్తం 6 ఎకరాల 11 గుంటల భూమిని 1959లో వారి భాగస్థులనుండి ముదుసు సుగుణయ్య ముదుసు అంజయ్య కొనుగోలు చేసి గత 60 సంవత్సరాలుగా అనుభవదారు కాలంలో ఉండి నేటి వరకు ఆ భూమిని సేద్యం చేసుకుంటూ అక్కడే జీవనం సాగిస్తూ ఉన్నారు. మరియు అదే భూమిలో వారి పూర్వీకుల సమాధులు ప్రస్తుతం వారు నివసిస్తున్నటువంటి గృహాలు కలిగి ఉన్నారన్నారు. మరియు గతంలో మండల ఎంఆర్ఓ సర్వే రిపోర్ట్ లు మరియు ఫీల్డ్ రిపోర్టులు కూడా ఈ యొక్క భూమి దళితులకే చెందినదిగా పత్రాలు కూడా సమర్పించడం జరిగిందని తెలియపరిచారు. అన్ని హక్కులు ఆ భూమిపై ఈ యొక్క దళితులకు చెందుతుందన్నారు. ఈ మధ్యకాలంలో ఇట్టి భూమి ఇతరులకు చెందినది అని ఈ దళితుల భూమి మీదికి వెళ్లి వారి సమాధులు ఇళ్లను ధ్వంసం చేసే ప్రయత్నం చేసి అక్కడ నివసిస్తున్నటువంటి దళిత ప్రజలను భయభ్రాంతులకు గురి చేసే ప్రయత్నం చేయడం ఎంతో దారుణమైన సంఘటనఅని అన్నారు. ఈ దళితుల భూమి విషయంలో ప్రభుత్వ అధికారులు తక్షణ స్పందించి ఈ దళితులకు న్యాయం చేయాలని కోరారు. అదేవిదంగా ధరణి ద్వారా భూమి చేసినటువంటి వారు, భూ హక్కులు కోల్పోతున్నటువంటి వారికి తక్షణం న్యాయం జరిగే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు నాయకులు, భూతం సైదులు, జాగటి యాదగిరి, పెరుమాళ్ళ వినోద్, తదితరులు పాల్గొన్నారు.


# ప్రభుత్వ విప్ ఐలయ్యను సన్మానించిన రాజాపేట నాయకులు



రాజాపేట, డిసెంబర్ 18(తీన్మార్ న్యూస్): తెలంగాణ ప్రభుత్వ విప్ గా ఎన్నికైన సందర్భంగా ఆలేరు నియోజవర్గ శాసనసభ్యులు బీర్ల ఐలయ్యను యాదగిరిగుట్ట ఆయన నివాసం లో రాజాపేట కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులునెమల మహేందర్ గౌడ్, రాజాపేట టౌన్ ప్రెసిడెంట్ ఐరేని నవీన్, నిమిలా కేదారి, బుడిగ పెంటయ్య, యువజన నాయకులు ఇంజ నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారం కోసమే పుర ప్రజావాణి

– ప్రజావాణిలో ఇచ్చిన ఫిర్యాదుల దరఖాస్తులను స్వీకరించిన మున్సిపల్ కమిషనర్ రామలింగం



జవహర్ నగర్, డిసెంబర్ 18(తీన్మార్ న్యూస్): సమస్యల పరిష్కారం కోసమే ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నామని కమిషనర్ రామలింగం చెప్పారు. మేడ్చల్ కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం జవహర్ నగర్ మున్సిపల్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఫిర్యాదులను స్వయంగా తానే తీసుకొని ఫిర్యాదులపై సకాలంలో చర్యలు తీసుకుంటామని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ప్రజావాణిలో వచ్చిన అన్నింటిలో భాగంగా 4 ఫిర్యాదులకు వెంటనే పరిష్కారం అయ్యేలా కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిఈఈ మాధవాచారి, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరెడ్డి మరియు మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేసిన సర్పంచ్ రాంప్రసాద్




ఆలేరు, డిసెంబర్ 18(తీన్మార్ న్యూస్): సహకార రంగంలో చేసిన విశేష కృషికిగాను నల్గొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి జాతీయ ఉత్తమ సహకార బ్యాంకు అధ్యక్షుడిగా ఎంపికైన సందర్భంగా సోమవారం ఆలేరు మండలంలోని రాఘవపురం సర్పంచ్ బక్క రాంప్రసాద్ గొంగిడి మహేందర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా సన్మానించారు. వారి వెంట బిఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అంధజేత

– గొప్ప మనసు చాటుకున్న పగడాల కనకయ్య ఫౌండేషన్ చైర్మన్ పగడాల ముత్తు



ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 18 (తీన్మార్ న్యూస్): వారిది నిరుపేద కుటుంబం కావడంతో వైద్య ఖర్చుల నిమిత్తం పగడాల కనకయ్య ఫౌండేషన్ చైర్మన్ ముత్తు ఆర్థిక సహాయం చేసేందుకు ముందుకు వచ్చి గొప్ప మనసు చాటుకున్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఇబ్రహీంపట్నం గ్రామానికి చెందిన ముస్లిం నిరుపేద కుటుంబానికి చెందినటువంటి ఎండి చాంద్ పాషా గత కొన్ని రోజులుగా క్యాన్సర్ వ్యాధికి సంబంధించి ఆపరేషన్ జరిగింది. కానీ రోగానికి సంబంధించిన మందులు తెచ్చుకోవడానికి ఇబ్బందిగా ఉందని తెలుసుకున్న పగడాల కనకయ్య ఫౌండేషన్ చైర్మన్ ముత్తు తన మనసుతో స్పందించి మందులకు సరిపోయే అవసరాలకు కుటుంబ అవసరాల కోసం సహాయం చేసారు. దీంతో చాంద్ పాషా కుటుంబ సభ్యులు పగడాల ముత్తుకి ధన్యవాదాలు తెలియజేశారు. ప్రజలందరికీ తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఈ సందర్భంగా ముత్తు పునరుద్ఘాటించారు. ఈ యొక్క కార్యక్రమం లో ఫౌండేషన్ సభ్యులు మొగిలి కిషన్, కమిటి సభ్యులు, చాంద్ పాషా, కుటుంబ సభ్యులు తధితరులు పాల్గొన్నారు.

# రాజుపేటలో బీఆర్ఎస్ పార్టీ నుండి భారీగా కాంగ్రెస్ లో చేరికలు

**– కాంగ్రెస్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన తుంబూరు దయాకర్ రెడ్డి**



పాలేరు ప్రతినిధి, డిసెంబర్ 18 (తీన్మార్ న్యూస్): పాలేరు నియోజకవర్గంలో కూసుమంచి మండలం రాజుపేట గ్రామంలో బీఆర్ఎస్ పార్టీకి పెద్ద షాక్ తగిలింది. రేలా వెంకట్రెడ్డి, కొర్ర రమేష్ అధ్వర్యంలో ఎస్సీ కాలనీవాసులు, తండావాసులు భారీ ఎత్తున ఖమ్మం పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో తుంబూరు దయాకర్ రెడ్డి సమక్షంలో ఈ చేరికలు జరిగినాయి. మంత్రి క్యాంపు కార్యాలయాల ఇన్చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి ఈ సందర్భంగా బీఆర్ఎస్ నుండి కాంగ్రెసులో చేరిన వారికి కాంగ్రెస్ కండవాలు కప్పి సాధారణంగా ఆహ్వానించినారు. పార్టీలో చేరిన వారు అబ్బనపురి చారి, సంద్ర వెంకట కుమార్, సబ్బు జానకి రామయ్య, వన్నాపురం వెంకట నరసింహారావు, బానోతు ఉపేందర్ నాయక్, సంద్ర వెంకన్న, చింత గోపి, ఉప్పల ఉదయ్, సంద్ర గోపి, మేళ్లచెరువు సద్గున్, షేక్ పాషా, భూక్య రాజేష్, షేక్ పాషా హుస్సేన్ బి, అబ్బనపూరి సూరి, సిలువేరు సాయి ఉన్నారు. ఈ సందర్భంగా తుంబూరు దయాకర్ రెడ్డి ,రేల వెంకటరెడ్డి, కొర్ర రమేష్ మాట్లాడుతూరీ, కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల పథకాలు నచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరిన రాజుపేట గ్రామస్తులందరికీ తగిన న్యాయం చేస్తామని, కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా వచ్చే పథకాలన్నీ అందరికి అదే విధంగా చొరవ తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రేలా వెంకటరెడ్డి, కొర్ర రమేష్ తో పాటుగా, యాస సత్యనారాయణ రెడ్డి, షేక్ మేరా సాహెబ్ లాడెన్, బైరిశెట్టి కోటయ్య, కోటా రామ్రెడ్డి, కిన్నెర ఉపేందర్, తదితరులు ఉన్నారు.

# పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు నెంబర్స్ వెంటనే విడుదల చేయాలి

**– ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఆర్ఎల్ మూర్తి టీ.నాగరాజు**



ఖమ్మం జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 18(తీన్మార్ న్యూస్): భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ సమావేశాలు జిల్లా కేంద్రంలో సుందరయ్య భవన్లో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఆర్ఎల్ మూర్తి, టి.నాగరాజు లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం వారు ఇచ్చిన ఆర్ గ్యారంటీలే కాకుండా విద్యా రంగంలో అనేక సమస్యల నిలయాలు గా ప్రభుత్వ విద్యాసంస్థలు ఉన్నాయి కొత్త ముఖ్యమంత్రి వాటి పై దృష్టి సారించాలి అన్నారు. గత 3 సంవత్సరాల నుండి 5వేల కోట్ల పైబడి విద్యార్థుల స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ పెండింగ్ లో ఉన్నాయి అని గత ప్రభుత్వం స్కాలర్ షిప్స్ రీయబర్స్ మెంట్ విడుదల చేయకుండా నిర్లక్ష్యము గా వ్యవహరించిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈనెల 20వ తేదీ నుండి డిగ్రీ విద్యార్థుల సెమిస్టర్ ప్రారంభం అవడంతో ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలలో స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ పై ఆధారపడి చదువుకుంటున్న పేద విద్యార్థులు ఫీజు లు కట్టలేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందీ పడుతున్నారు అని వారు అన్నారు. అదేవిదంగా వసతి గృహాల్లో చదువు కుంటున్న విద్యార్థులకు గత 5 నెలల నుండి పెండింగ్ బిల్లులు విడుదల కాక తీవ్ర ఇబ్బందీ పడుతున్నారు. అన్నారు అదేవిదంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న హాస్టల్ విద్యార్థులకు మేస్ ఛార్జీలు పెరిగిన ధరలకు అనుగుణంగా మేస్ కాస్మొటిక్ ఛార్జీలు పెంచవలసిన అవసరం ఉంది అన్నరు 35 రూపాయిలు తో 3పుటలు భోజనం ఎట్లా సాధ్యపడుతుంది అన్నారు వారు అదేవిదంగా, గత ప్రభుత్వం కేజీ టు పీజీ పేరుతో ఏర్పాటు చేసిన నూతన గురుకులాల్లో విద్యార్థులకు అద్దె భవన్లో ఇరుకు గదుల్లో తీవ్ర ఇబ్బందీ పడుతున్నారు అని వారు ఆందోళన వేక్తం చేశారు. వెంటనే ప్రభుత్వ విద్య రంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని యెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యము లో లో సమరశీల పోరాటాలు నిర్వహిస్తాం అని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లాల అధ్యక్ష పర్విన్, రాజు, రాష్ట్ర కమిటీ సభ్యులు బి.వీరభద్రం, శ్రీకాంత్ వర్మ, అశోక్ రెడ్డి, సాయికుమార్, ప్రశాంత్, భరత్, రమ్య, తదితరులు పాల్గొన్నారు.




# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**– జిల్లా కలెక్టర్ భారతి హోలీకేరి**





ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 18 (తీన్మార్ న్యూస్): ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలకు అధిక ప్రాధాన్యతనిస్తూ వచ్చిన ఫిర్యాదులకు సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ భారతి హోలీకేరీ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమవేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా తమ సమస్యలు తెలపడానికి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ భారతి హోలీకేరీ, అదనపు కలెక్టర్ భూపాల్ రెడ్డి, డీఆర్ఓ సంగీతతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అధికారులు ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి ఖచ్చితంగా హాజరు కావాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సత్వరమే స్పందించి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సోమవారం రోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం (176) ఫిర్యాదులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ యొక్క కార్యక్రమంలో వివిధ జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ మేధావి బాబాసాహెబ్ అంబేద్కర్ అడుగుజాడల్లో నడుద్దాం

**– అంబేద్కర్ లేకుంటే బీసీ,ఎస్సి,ఎస్టీ లను మనుషులుగా గుర్తించేవారు కాదు**

**– అంబేద్కర్ యువజన సంఘాన్ని ఎన్నుకున్న అవునూర్ గ్రామస్థులు**





రాజన్న సిరిసిల్లా ప్రతినిధి, డిసెంబర్ 18(తీన్మార్ న్యూస్): మండలంలోని అవునూర్ గ్రామంలో డాక్టర్.బీ. ఆర్ అంబేద్కర్ యువజన సంఘం – (మాల కులస్తులు) నిర్వహించిన ఎన్నికలలో ఓటింగ్ ప్రాతిపదికన ఎన్నుకున్నట్లు తెలిపారు. ఎన్నికలల్లో అధ్యక్షులుగా గెలుపొందిన బండ చంద్ర శేఖర్ రాజు (మాజీ సైనికుడు), మాట్లాడుతూ సంఘాన్ని, సంఘం యొక్క బాధ్యతలను, మర్యాదలను, హక్కులను కలిసికట్టుగా నిర్వర్తించాలని అంబేద్కర్ అసాయసాధనకు కృషిచేస్తాం అని అంబేద్కర్ దేశంలో న్యాయవాదిగా, ఆర్థిక శాస్త్రవేత్తగా, రాజకీయ నేతగా, సంఘ సంస్కర్తగా, అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశాడని స్వతంత్ర భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రిగా పని చేసాడని,రాజ్యాంగ శిల్పి అని తెలిపారు. అందరం అంబేద్కర్ ని ఆదర్శంగా తీసుకొని సంజంతో మమేకమై ఉండాలని తెలిపినారు ఇట్టికార్యక్రమంలో ఉపాధ్యక్షులుగా మంత్రి రాజయ్య, ప్రధాన కార్యదర్శి బత్తుల శ్రవణ్, సంయుక్త కార్యదర్శి బత్తుల నవీన్, కోశాధికారి సొల్ల చెంద్రం, సలహాదారులు ప్యారం సింహాద్రి, బత్తుల భాస్కర్, కార్యవర్గ సభ్యులుగా ప్యారం రాజేష్, ప్యారం రమేష్, గుండం దేవదాస్, బత్తుల బాబు, జక్కుల నర్సయ్య, ప్యారం రవీందర్, కొంపెల్లి రామస్వామి, బత్తుల పోచయ్య, మంత్రి బాబు, తొండల శ్రీనివాస్, అంబేద్కర్హొయువజన సంఘం ఎన్నికల నిర్వహణ కమిటీ సభ్యులు నేరెళ్ల స్వామి, దాసరి విశ్వనాథ్, సొల్ల క్రాంతి, బత్తుల సుమన్, జక్కుల నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ డ్రైవర్స్,ఓనర్స్ అసోసియేషన్ నాలుగవ సంవత్సర వార్షికోత్సవ సభ

**– వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో డ్రైవర్ల సమస్యలపై చర్చించాలి**



ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 18 (తీన్మార్ న్యూస్): తెలంగాణ డ్రైవర్స్, ఓనర్స్ అసోసియేషన్ నాలుగవ సంవత్సర వార్షికోత్సవ సభ,పడాల వారి మినీ ఫంక్షన్ హాల్ వనస్థలిపురం లో, అధ్యక్షులు దూపం అంజనేయులు,ప్రధాన కార్యదర్శి చిట్టాల ప్రేమ్ చందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. సభకు ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లెపల్లి జగన్మోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు అసోసియేషన్ నాలుగవ సంవత్సరం ముగించుకొని ఐదవ సంవత్సరంలో అడుగులేస్తున్న సందర్భంగా వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో రవాణరంగ కార్మికుల సమస్యల పై చర్చించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు టాక్సీల ద్వారా పన్నులు చెల్లించి ఆదాయానికి తోడ్పడుతుంటే రవాణరంగ కార్మికుల బతుకులు మాత్రం దుర్బలంగా ఉన్నాయని తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలలో క్యాబ్ డ్రైవర్ల సమస్యలపై చర్చించి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో



మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు మోటార్ ట్రాన్స్పోర్ట్ కార్మికుల కు సంవత్సరానికి రూ.12000/– లు ఆర్థిక సహాయం అందచేస్తాం అని తెలిపారు అని గుర్తు చేసారు. ఇచ్చిన మాట ప్రకారం వెంటనే ప్రభుత్వం ఆర్థిక సహాయం అంధజేయాలని కోరారు. రవాణా వాహనాలపై సింగల్ పర్మిట్ విధానాన్ని ప్రవేశపెడతాం, రవాణ వాహనాల ఫిట్ నెస్ చలానాలను సంవత్సరానికి ఒకసారి సమీక్షించి సవరిస్తాం, డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి సామాజిక భద్రత కల్పిస్తాం, పెండింగ్ లో ఉన్న అన్ని ట్రాఫిక్ చలానాలు 50% రాయితీతో వన్ టైం సెటిల్మెంట్ ద్వారా పరిష్కరిస్తాం అని చెప్పి మేనిఫెస్టో కమిటీ లో చెప్పినారు. ట్రాన్స్పోర్ట్ కార్మికులు సమస్యలు అతి త్వరలో పరిష్కరించాలని కోరారు. అనంతరం రవాణరంగ కార్మికులు ఆర్థికంగా ఇబ్బందులు తట్టుకోలేక ఆత్మహత్య చేసుకునే పరిస్థితిలో ఉన్నారని, రాష్ట్రంలో డ్రైవర్ల పై దాడులు జరుగుతున్నాయని రక్షణ కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. రవాణరంగ కార్మికులకు ప్రత్యేక వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేసి వారి జీవనాన్ని మెరుగుపరిచేందుకు ప్రభుత్వం సహకరించాలని కోరారు. ఢిల్లీ, కేరళ, కర్ణాటక రాష్ట్రాలలో మాదిరిగా తెలంగాణ రాష్ట్రంలో కూడా మోటర్ ట్రాన్స్పోర్ట్ కార్మికుల కోసం ప్రత్యేక ఆప్ ను తయారు చేసి కార్పొరేట్ శక్తులు ప్రయాణికుల నుంచి డబ్బులను దండుకోకుండా డ్రైవర్లకు ప్రభుత్వానికి మేలు జరిగేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. రాపిడో, ఓలా ఉబర్, బైకులు తెల్ల నెంబర్ ప్లేట్లు వేసుకొని అక్రమంగా ప్రయాణికులను చేరవేస్తున్నారని ఆక్రమ రవాణాను అరికట్టాలని రవాణ రంగ కార్మికులు తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో లీగల్ అడ్వైజర్ బొయ్య ఆంజనేయులు, సెక్రటరీ రవికుమార్, రాసాని మద్దిలేటి, పులకరం సామి, నాగబాబు, ఇన్చార్జులు బాలప్ప, శంకర్, చందర్ నాథ్, వెంకన్న, బాలరాజు, నాగేంద్రప్ప, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# పిర్యాదులు సత్వరమే పరిష్కరించాలి





భువనగిరి జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 18(తీన్మార్ న్యూస్): ప్రజలందించిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు జి.వీరారెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం నాడు కలెక్టరేటు కార్యాలయంలోని సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన ప్రజల నుండి 10 ఫిర్యాదులను స్వీకరించారు. రెవిన్యూ శాఖ 4, ఉపాధి కల్పన శాఖ 3, జిల్లా పంచాయితీ కార్యాలయం, మత్స్యశాఖ, విద్యాశాఖ ఒక్కొక్కటి చొప్పున ఉన్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి పద్మజారాణి, కలెక్టరేటు సూపరింటెండెంట్ రామ్మూర్తి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అవగాహన తప్పనిసరి

**– ఎస్సై ప్రవీణ్ కుమార్**



తుంగతుర్తి: సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు పూర్తి అవగాహన కలిగి, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తుంగతుర్తి ఎస్ఐ ప్రవీణ్ కుమార్, షీ టీం ఏఎస్ఐ పాండు నాయక్ అన్నారు. సోమవారం జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే, షీ టీం ఇన్చార్జ్ సూర్యాపేట డి.ఎస్.పి నాగభూషణంల ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో షీ టీమ్స్, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడారు. ఈ మేరకు పోలీస్ కళాబృందం చేత షీ టీమ్స్, మహిళల భద్రత రక్షణ,100 డయల్ గురించి, సోషల్ మీడియా, ఓటిపి ఫ్రాడ్స్, సైబర్ నేరాల గురించి, టోల్ ఫ్రీ నెంబర్ 1930 గురించి, సెల్ ఫోన్ వలన కలిగే అనర్థాల గురించి, చెడు వ్యసనాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ఆట పాటల ద్వారా విద్యార్థినీలకు అవగాహన కల్పించడం జరిగింది అన్నారు. ఆన్ లైన్ ద్వారా లావాదేవీలు చేసేవారు కొత్త వ్యక్తుల మాటలు నమ్మరాదని, తెలియని మెసేజ్ లపై క్లిక్ చేయరాదని అన్నారు. బహుమతులు వచ్చాయని, లాటరీ తగిలిందని, లోన్లు ఇస్తామని, ఇతరత్రా ఆశ చూపి ఆన్ లైన్ ద్వారా డబ్బులకు ఎరవేస్తారని అటువంటి వ్యక్తులు పంపే మెసేజ్ లకు స్పందించరాదని వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్ చార్జి ప్రిన్సిపాల్ స్రవంతి, షీ టీం హెడ్ కానిస్టేబుల్ ఎల్లారెడ్డి, పోలీస్ సిబ్బంది, కళాబృందం ఇంచార్జ్ ఎల్లయ్య, గోపయ్య, చారి, నాగార్జున, కృష్ణ, విద్యార్థినిలు, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ వైద్యులకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటా

**– భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**– ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన ఆర్ఎంపీ, పిఎంపీ అసోషియేషన్**

మల్హర్ రావు : అసెంబ్లీ ఎన్నికల్లో భూపాలపల్లి జిల్లా ఆర్ఎంపీ, పిఎంపీ అసోసియేషన్ కు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటానని నూతనంగా గెలుపొందిన భూపాలపల్లి జిల్లా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు భరోసా ఇచ్చారు.ఎమ్మెల్యేగా గెలుపొంది క్యాంపు కార్యాలయానికి విచ్చేసిన గండ్రను జిల్లా ఆర్ఎంపీ,పిఎంపీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కత్తి సంపత్ ఆధ్వర్యంలో ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు ఎన్నికల ముందు గ్రామీణ వైద్యులకు ఇచ్చిన హామియైన కమ్యూనిటీ భవన నిర్మాణం కోసం స్థలంతోపాటు నిధులు మంజూరు చేయిస్తానన్నారు మాట ఇస్తే తప్పకుండా చేస్తానని గత పాలకుల వలె అబద్ధపు హామీలు ఇవ్వనున్నారు. త్వరలోనే సంబంధించిన అధికారుల దృష్టికి తీసుకపోయి అమలు చేస్తామన్నారు. నాతో కానివి అవసరమైతే సీఎం రేవంత్ రెడీపీతో అయిన మాట్లాడి అభివృద్ధి పనులు చేయించడమే తన లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అర్బన్ అధ్యక్షుడు రమేష్,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వంగ కుమారస్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి బాలరాజు, చైర్మన్ లక్ష్మీ నారాయణ, ఉపాధ్యక్షులు చింతల కుమార్ యాదవ్,దొడ్ల అశోక్,రగు, సంతోష్, వర్కింగ్ ప్రెసిడెంట్ రాజు, కోశాధికారి రమేష్, చారి,సాంబయ్య, మోహన్ రెడ్డి, శ్రీనివాస్, ఆయా మండలాల అధ్యక్ష, కార్యదర్శులు, సీనియర్ వైద్యులు పాల్గొన్నారు.

# ఆర్ఎంపీ,పిఎంపీల ఆశయాన్ని నెరవేరుస్తా

## – జిల్లా అధ్యక్షుడు కత్తి సంపత్ గౌడ్



మల్హార్ రావు : జిల్లాలోని అన్ని మండలాల్లోని గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రతి గ్రామీణ వైద్య మిత్రుడి ఆశయమైన జిల్లా కేంద్రంలో కమ్యూనిటి హాల్ నిర్మాణం త్వరలోనే పూర్తి అయ్యేందుకు తమవంతుగా కృషి చేస్తానని భూపాలపల్లి ఆర్ఎంపీ,పిఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు కత్తి సంపత్ గౌడ్ భరోసా ఇచ్చారు.ఆదివారం జిల్లా కేంద్రంలో అధ్యక్షుడు అధ్యక్షతన ప్రధాన కార్యదర్శి బాలరాజు అత్యవసర ఈసి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కమిటీ,ఆయా మండలాల కమిటీ సభ్యులు పలు సమస్యలపై తమ గొంతుకలను వినిపించారు.

ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడారు జిల్లా నూతన కార్యవర్గం ఎన్నికకు ముందు గ్రామీణ వైద్యులకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటాన్నన్నారు. సంఘం పటిష్టం, కమ్యూనిటి భవన నిర్మాణం కోసం కృషి చేస్తానన్నారు.మాట తప్పితే దేనికైనా సిద్ధమే అన్నారు.కమిటీ ఐఖ్యత కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.కమిటీ నిబంధనలు పాటించాలని,అతిక్రమిస్తే ఎంతటివారిపైనైనా చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అర్బన్ అధ్యక్షుడు రమేష్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వంగా కుమారస్వామి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాజు, కోశాధికారి రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు చింతల కుమార్ యాదవ్, దొడ్ల అశోక్,రఘు,సంతోష్, చైర్మన్ లక్ష్మీ నారాయణ, చారి, సాంబయ్య, మోహన్ రెడ్డి, శ్రీనివాస్,ఆయ మండలాల అధ్యక్ష, కార్యదర్శులు, సీనియర్ గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు.

# మంత్రి శ్రీదర్ బాబుకు ఘన స్వాగతం

## – అడుగడుగునా నీరాజనాలు
## – ఆరు గ్యారంటీలు అమలు చేస్తాం
## – వామన్ రావు దంపతుల హత్యపై విచారణ చెపిస్తాం



మల్హార్ రావు : తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రిగా ప్రమాణస్వీకారం చేసి మంథని నియోజకవర్గానికి విచ్చేసిన దుద్దిళ్ళ శ్రీధర్ బాబుకు పెద్దపల్లి నుంచి మంథని వరకు అడుగడుగునా పూల వర్షాలతో జన నీరాజనాలు ఘన స్వాగతం పలికారు.రాష్ట్ర ఐటి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మొదటిసారి మంథనికి వచ్చిన సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబుకు కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు,యూత్,మహిళ నాయకురాళ్లు ఘనంగా స్వాగతం పలికారు.కమాన్ పూర్ లో ఇసుకతో మంత్రి శ్రీధర్ బాబు సైకత చిత్రపటం వేయగా మంత్రి కలాకృతిని తిలకించారు.తెలంగాణలో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వంద రోజుల్లో అమలు చేస్తామని దుద్దిళ్ల అన్నారు.వీటిలో ఇప్పటికే రెండు గ్యారెంటీలను అమల్లోకి తీసుకొచ్చామని తెలిపారు.ఏ ఆకాంక్షల కోసం తెలంగాణ కోరుకున్నారో వాటిని అమలు చేస్తామన్నారు.రౌడీయిజం, గుండాయిజం, మర్డర్ పొలిటిక్స్ కి వ్యతిరేకంగా ప్రజలు శాంతియుత వాతావరణం కోరుకొని తీర్పునిచ్చారని తెలిపారు.ఇష్ట రాజ్యాంగ, అడ్డగోలుగా మాట్లాడే వారికి ప్రజలు బుద్ధి చెప్పినట్టుగా తెలిపారు.అడ్వకేట్ వామన్ రావు దంపతుల హత్యలో ప్రత్యక్షంగా, పరోక్షంగా పాత్రదారులైన వారిపై ఖచ్చితంగా విచారణ చేపిస్తామన్నారు.ప్రస్తుతం ఖాళీగా ఉన్న ఖజానాను ఆర్థిక క్రమశిక్షణతో రెవెన్యూని సమకూర్చుకొని రాష్ట్ర ప్రజలకు అభివృద్ధి సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు.అనంతరం ఉమ్మడి రాష్ట్ర మాజీ స్పీకర్ స్వర్గీయ శ్రీపాదరావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, యూత్, మహిళ నాయకురాళ్లు,కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ఈ నెల 31 వరకే పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాల దరఖాస్తుకు చివరి తేది

భువనగిరి జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 18(తీన్మార్ న్యూస్): 2023-24 విద్యాసంవత్సరానికి గానూ జిల్లా లోని వివిధ ప్రైవేటు, ప్రభుత్వ కళాశాలల్లో వివిధ కోర్సులలో విద్యనభ్యసిస్తున్న అర్హులైన యస్సి. విద్యార్థులు (ఫ్రెష్ మరియు రెన్యువల్) కు గాను పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాలకు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి యం.జయపాల్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు గడువుకు చివరి తేది. 31.12.2023 అని తెలియజేశారు. పెండింగ్ లో ఉన్న 2022-23 సంవత్సరంకు గాను పోస్ట్ మెట్రిక్ హార్డ్ కాపీలు జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి యాదాద్రి భువనగిరి కార్యాలయములో తేది. 23.12.2023 లోగా సమర్పించాలని కోరారు.

విద్యార్థుల ఉపకారవేతనాల నమోదు ప్రక్రియ పోస్ట్ మెట్రిక్ (ఫ్రెష్ మరియు రెన్యువల్) కోసం ఈ-పాస్ వెబ్ సైట్ http://telanganaepass.cgg.gov.in నందు ధరకాస్తు చేసుకోవాలని కోరారు.

# సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకల పోటీలు ప్రారంభం

## – రామగుండం ఏరియా-వన్ లేడీస్ క్లబ్ సభ్యులకు ఆటల పోటీలు



గోదావరిఖని టౌన్ డిసెంబర్ 18... సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని రామగుండం ఏరియా-వన్ లేడీస్ క్లబ్ సభ్యులకు సోమవారం ఇల్లందు క్లబ్ నందు వివిధ ఆటల పోటీలను నిర్వహించటం జరిగింది. శ్రీమతి జయ శ్రీ సాంబయ్య ముఖ్య అతిదిగా హాజరు అయి ఇట్టి పోటీలను ప్రారంభిం చటం జరిగింది. ఈ పోటీలకు లేడీస్ క్లబ్ సభ్యులకు ఏంతో ఉత్సాహంగా పాల్గోన్నారు. వివిధ ఆటల పోటీలు బెలూన్ బ్లాస్ట్, బాంబ్ ఇన్ సిటి, బాల్ ఇన్ బాస్కెట్, వాటర్ ఫిల్లింగ్ విత్ డస్టర్, బ్యాంగిల్ కలెక్షన్ ఆటలను నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన వారికి సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకల .23. డిసెంబర్.2023 జవహర్ లాల్ నెహ్రూ క్రీడా మైదానంలో ముఖ్య అతిథుల చేతుల మిధుగా బహుమతుల ప్రధానోత్సవం చేయటం జరుగుతుందని తెలిపారు. జవహర్ లాల్ నెహ్రూ క్రీడా మైదానంలో జరుగు సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మహిళలు అధిక సంఖ్యలో హాజరు కావాలని తెలిపారు ఈ కార్యక్రమంలో లేడీస్ క్లబ్ సెక్రటరీ చిలక లక్ష్మి శ్రీనివాస్, కో-అర్డినేటింగ్ అధికారి బంగారు సారంగా పాణి, లేడీస్ క్లబ్ సభ్యులు కవిత, రామ, తార, కళ్యాణి, శ్రీవాణి,హేమ, సుధా, కో-ఆర్డినేటర్లు మేడి తిరుపతి, నగునూరి రవి కుమార్ తదితరులు పాల్గోన్నారు.

# బెల్ట్ బంద్..అయ్యేనా.?

## – మూసివేయాలని యోచిస్తున్న ప్రభుత్వం
## – మండలంలో 50కి పైగానే బెల్టు షాపులు




మల్హార్ రావు : పల్లె ప్రజలకు నిద్రలేమి రాత్రులు గడిపేలా చేస్తున్న బెల్టుషాపుల నిర్వహణకు ప్రభుత్వం కళ్లెం వేసేలా చర్యలకు ముందడుగు వేస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా బెల్టుషాపులు ఎత్తివేసేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటున్నట్టుగా తెలుస్తోంది.మండలంలోని 15 గ్రామపంచాయతీ పరిధిల్లో సుమారుగా 50 వరకు బెల్టుషాపులు ఉండగా రూ.వేలల్లో వ్యాపారం సాగుతోంది. పల్లెల్లో కిరాణషాపులు, హోటళ్ళలో బాహాటంగానే బెల్టు దందా నడుస్తోంది. అక్రమంగా నిర్వహిస్తున్న బెల్టుషాపులకు అడ్డుకట్ట వేయాల్సిన ఎక్సైజ్ శాఖ అధికారులు మామూళ్లు తీసుకుంటు ప్రోత్సహిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### మద్యానికి బానిసలుగా

గ్రామాల్లో బెల్టుషాపుల పేరిట మద్యం అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి.ఏ సమయంలోనైనా మద్యం అందుబాటులో ఉంచడంతో కూలీలు మొదలుకొని రైతులు, ఇతర వ్యాపారాలు చేసుకునేవారు ఇతర కష్టపడి సంపాదించిన దాంట్లో ఎక్కువశాతం తాగడానికే వెచ్చించడంతో కుటుంబాలు ఆర్ధికంగా చితికిపోతున్నాయి. వైన్స్ లు నిర్ణిత సమయాల్లో మూసివేస్తున్న బెల్టుషాపులకు నియంత్రణ లేకపోవడంతో యువత ఎక్కువశాతం బానిసలవుతున్నారని మహిళల నుంచి ఆవేదన వ్యక్తం అవుతోంది. దినికి అడ్డుకట్ట వేయడానికి ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్లుగా సమాచారం. బెల్టుషాపులను మూసివేయాలని పలుమార్లు మహిళలు,వివిధ సంఘాల నుంచి ఆందోళనలు, నిరసనలు వ్యక్తమైన నేపథ్యంలో బెల్టుషాపులపై ఎక్సైజ్ శాఖ చర్యలు చేపడుతున్నట్లుగా తెలుస్తోంది.బెల్టుషాపులు నిర్వహించే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసే దిశగా అడుగులు వేస్తున్నట్లుగా సమాచారం.అసెంబ్లీ ఎన్నికల సమయంలో పోలీసులు, ఎక్సైజ్ శాఖ అధికారులు అన్ని బెల్టుషాపులు మూయించారు.కోడ్ ముగియగానే మళ్ళీ బెల్టుషాపుల దందాలకు రెక్కలొచ్చాయి.మండల వ్యాప్తంగా ఎక్కువగా తాడిచెర్ల, కాపురం పల్లి, మల్లారం,పెద్దతూండ్ల, కొయ్యూర్, రుద్రారం, ఎడ్లపల్లి, వళ్లెంకుంట, నాచారం,ఆన్ సాన్ పల్లి, చిన్నతూండ్ల, గాధంపల్లి,కొండంపేట గ్రామాల్లో విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు జరుగుతున్నాయి.బెల్టుషాపులకు సంబంధించిన అధికారుల మామూళ్ల విషయం వైన్స్ నిర్వాహకులే చూసుకుంటున్నట్లుగా తెలుస్తోంది.పల్లెల్లో బెల్టుషాపులు మూసివేయాలని,వారికి సహకరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని మహిళ సంఘాల ప్రతినిధులు కోరుతున్నారు.

# మహిళా రైతులతోనే వ్యవసాయాభివృద్ధి



జహీరాబాద్, : మహిళా రైతులతోనే వ్యవసాయరంగం అభివృద్ధి చెందుతుందని డీడీఎసబోర్డు డైరెక్టర్ డా.రుక్మిణీరావు పేర్కొన్నారు. ప్రపంచ విత్తనదినోత్సవం సందర్భంగా డీడీఎసలో మహిళారైతులు వివిధరకాల విత్తనాలను ప్రదర్శిం చారు. ఇందులో 26 గ్రామాలకు చెందిన రైతులు 50రకాల విత్తనాలను ప్రదర్శనకు తీసుకువచ్చారు. ఎక్కువ రకాల విత్తనాలను తీసుకువచ్చిన బిడెకన్నె, గుంజోటీ గ్రామాల మహిళారైతులు చంద్రమ్మ, నర్సమ్మ తదితర రైతులను సన్మానించి బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా డీడీఎసబోర్డు డైరెక్టర్ డా.రుక్మిణీరావు మాట్లా డుతూ.. జహీరాబాద్ ప్రాంతంలో డీడీఎస్ ఆధ్వర్యంలో మహిళా రైతులు 40 ఏళ్లుగా పాతపంటల విత్తనాలను కాపాడుతున్నారన్నారు. ఈ మహిళారైతుల వద్ద సుమారు 50రకాల పైచిలుకు విత్తనాలు ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వం సహాయ సహకారాలను అందిస్తే ఇలాంటివారు ఆర్థికంగా నిలదొక్కుకుంటారన్నారు. జహీరాబాద్ ప్రాంతంలో డీడీఎస్ వివిధరకాల కార్యక్రమాలను చేపట్టి దేశవిదేశాల్లో మహిళారైతులకు అరుదైన గౌరవం దక్కేలా కృషి చేశామన్నారు. విత్తనాలను మార్కెట్‌లో విక్రయించడంకంటే మండల కేంద్రాల్లో, గ్రామాల్లో కమ్యూనిటీ సీడ్‌బ్యాంకులను ఏర్పాటు చేయాలని సూచించారు. విత్తనాలకు సంబంధించి శాస్త్రవేత్తలు చేసే పరిశోధనల్లో మహిళారైతులను భాగస్వామ్యం చేయాలన్నారు.

# రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలి



గద్వాల : రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి సీడ్ కంపెనీల ప్రతినిధులు, ఆర్గనైజర్లను ఆదేశించారు. సీడ్ పత్తి రైతులు నష్టపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశపు హాలు లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. కంపెనీలు, ఆర్గనైజర్లు సమన్వయంతో రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించేందుకు ప్రణాళికను సిద్ధం చేసుకొని, సంబంధిత శాఖకు అందించాలని చెప్పా రు. ఏ రైతు ఎన్ని ఎకరాల్లో విత్తనాలు వేస్తారో సమా చారం ఉండాలన్నారు. ఫెయిల్ అయిన సీడ్ వివరాలను ప్రతీ రైతు మొబైల్ ఫోన్‌కు సమాచారం అందించాలని చెప్పారు. ఆర్గనైజర్లు ఒప్పందాలు చేసుకోవాలని, కమిటీ ఏర్పాటు చేసి ఫెయిల్ అయిన విత్తనాలకు సంబంధించి వీడియోగ్రఫీ, ఫొటోలు తీసి రైతులకు ఇవ్వాలని చెప్పా రు. గట్టు, కేటీదొడ్డి మండలాల్లోని పత్తి చేలల్లో పిల్లలతో పని చేయించొద్దని తెలిపారు. సంబంధిత శాఖ తరఫున ఏఈలు సాంకేతిక సహకారం అందిస్తూ రైతులకు అవగాహన కల్పించాలని చెప్పారు. కంపెనీలు నాణ్యమైన విత్తనాలు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని, కాటన్‌సీడ్ ధర పెరిగేలా చూడాలని ఆదేశించారు. సమావేశంలో వ్యవసాయశాఖ అధికారి గోవింద్‌నాయక్ ఉన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనలను పకడ్బందీగా పాటి స్తూ సకాలంలో ఎన్నికల పనులను పూర్తిచేయాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి అ?ధికారులకు ఆదేశించారు. ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులపై హైదరాబాద్ నుంచి ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్, సంయుక్త ప్రధాన ఎన్నికల అధికారి టి.రవికిరణ్ బుధవారం కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోని అసెంబ్లీ నియోజకవర్గాలకు రిటర్నింగ్ అధికారులను నియమించేందుకు ప్రతిపాదనలను ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం, నిర్దేశించిన నమూనాలలో మూడు రోజుల్లో పంపాలన్నారు. జూన్ మాసంలో ఈవీఎం, వీవీప్యాట్లకు ఎఫ్ఎల్‌సీ నిర్వహించాలని చెప్పారు. రాజకీయ పార్టీలకు ముందస్తు సమాచారం అందించి వీడియో రికార్డింగ్ నిర్వహిస్తూ ఎఫ్ఎల్‌సీ పూర్తి చేయాలన్నారు. అనంతరం కలెక్టర్ వల్లూరు క్రాంతి అధికారులతో మాట్లాడుతూ ప్రతీ శనివారం అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం నిర్వహించి, ఓటరు జాబితాలో వచ్చే మార్పులు, ఎన్నికల కమిషన్ సూచనలను వివరించాలన్నారు. అలంపూర్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో 49 మంది తొలగించిన ఓటర్లు ఉన్నం దున మరోసారి పూర్తిస్థాయిలో పరిశీలించాలని చెప్పారు. 18 మంది చనిపోయిన వారు ఉన్నందున డెత్ సర్టిఫికెట్లు తీసుకోవాలని, షిఫ్ట్ అయిన వారి ఇంటికి వెళ్లి పక్కాగా వివరాలు తెలుసుకోవాలని సూచించారు. ఫార్మాట్ తయారుచేసి పంచాయితీ సెక్రటరీలకు, సర్పంచులకు పంపించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్డీవో రాములు, సూపరింటెండెంట్ వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు. మహిళల ఆరోగ్యంపై తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. అందుకోసం ఆరోగ్య మహిళా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ చాంబర్‌లో వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. జిల్లాలో మూడు ఆరోగ్య మహిళా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. మహిళా వైద్యాధికారులున్న క్యాతూరు, మల్దకల్, మానవపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వీటిని ప్రారంభించేందుకు వైద్య ఆరోగ్యశాఖ ఏర్పాట్లను పూర్తి చేసిందని చెప్పారు. ఈ కేంద్రాల్లో ప్రతీ మంగళవారం మహిళలకు ప్రత్యేక ఓపీ నిర్వహిస్తామని తెలిపారు. క్యాన్సర్ స్క్రీనింగ్,ఓరల్ క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్, డయాగ్నోస్టిక్, సూక్ష్మపోషక లోపాలు, మూత్రనాళిక ఇన్‌ఫెక్షన్లు తదితర వ్యాధుల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోనున్నామన్నారు. ఈ కేంద్రాలకు మహిళలు వచ్చేలా ఆశ, ఏఎన్ఎంలు వారికి అవగాహన కల్పించాలన్నారు. జిల్లా వైద్యాధికారి డాక్టర్ శశికళ, డిప్యూటీ డీఎంహెచ్‌వో సిద్ధప్ప, ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిశోర్‌కుమార్, వైద్యులు వృశాలి, స్రవంతి పాల్గొన్నారు.

# సింగరేణి ఎన్నికలు వాయిదా వేయాలనే కుట్రలను తిప్పి కొట్టండి!

## – ఐ కృష్ణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి T GLBKS-IFTU



గోదావరిఖని టౌన్ డిసెంబర్ 18.... తెలంగాణ గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం (IFTU) R G 1. డివిజన్ కమిటీ సమావేశం డివిజన్ అధ్యక్షులు ఎం కొమరయ్య అధ్యక్షతన గోదావరిఖని ఐ ఎఫ్ టి యు కార్యాలయంలో సోమవారం జరిగింది.

ఈ సమావేశాన్ని ఉద్దేశించి తెలంగాణ గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం(IFTU) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐ కృష్ణ మాట్లాడుతూ సింగరేణిలో ఎన్నికల ప్రక్రియ అనేక కారణాల చేత వాయిదా పడుతూ పడుతూ చివరికి డిసెంబర్ 27వ తేదీన ఎన్నికలు నిర్వహించడానికి సింగరేణి యాజమాన్యం లేబర్ డిపార్ట్మెంట్ పూర్తి సన్నాహాలు ప్రారంభించింది. కార్మిక సంఘాల నామినేషన్స్ గుర్తులు కేటాయించడం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా గత వారం రోజుల నుండి కార్మిక సంఘాలు తమ తమ రావులపైన ప్రచార కార్యక్రమాలు మొదలు పెట్టారు. వారివారి అభిప్రాయాలను కార్మికులకు వివిధ వేదికల ద్వారా ప్రచారం చేసుకుంటున్నాయి. రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎనర్జీ మినిస్టర్ హైకోర్టును ఆశ్రయించి ఎన్నికల వాయిదాకు ప్రయత్నం చేస్తున్నారని తెలంగాణ గోదావరిలో బొగ్గు గని కార్మిక సంఘం దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. యధావిధిగా డిసెంబర్ 27న ఎన్నికలు నిర్వహించడానికి రాష్ట్ర ప్రభుత్వం అనుమతించాలని కోర్టులో ఉన్న కేసును విత్డ్రా చేసుకోవాలని తెలంగాణ గోదావరి లయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈ నరేష్, సంఘం నాయకులు ఎన్ సి బాబు,పేరుక మొండయ్య, ఎండి యూసఫ్, ఐ శంకర్ , ఐ సాంబయ్య, మహేందర్, అఫ్జల్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# ఐఎన్టీయూసీ ప్రోత్సాహంతోనే ఎన్నికల వాయిదా పిటిషన్

## – ఏఐటీయూసీ నాయకుల ఆరోపణ

గోదావరిఖని టౌన్ డిసెంబర్ 18... తెలంగాణ స్టేట్ హైకోర్టులో సోమవారం ఉదయం సింగరేణి ఎన్నికల విషయం మీద ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి సింగరేణి ఎన్నికల వాయిదా వేయాలని వేసిన పిటిషన్ మీద విచారణ జరిగిందనీ ఏఐటీయూసీ భూపాల్ పల్లి ఏరియా బ్రాంచ్ కార్యదర్శి 11 రమేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు

ఈవిచారణకు పిటిషన్ని స్వీకరించిన జడ్జి యాజమాన్యాన్ని ప్రశ్నిస్తూ, 25. సెప్టెంబర్ 2023న సింగరేణి ఎన్నికలు 27. డిసెంబర్2023న నిర్వహిస్తామని అండర్ టేకింగ్ ఇచ్చిన మీరు ఇంధన శాఖ కార్యదర్శి ఇచ్చిన పిటిషన్ మీద ఎందుకు స్పందించలేదని ప్రశ్నిస్తూ వారి కౌంటర్ ని వెంటనే దాఖలు చేయమని కోరుతూ కేసును గురువారానికి అనగా 21 డిసెంబర్2023 కు వాయిదా వేశారు.ఈ కేసు గురించి ఎంక్వయిరీ చేయగా తేలినది ఏమిటంటే సింగరేణిలో ఎన్నికలు వాయిదా కోరడానికి ప్రధాన కారణం ఐ ఎన్ టియు సి నాయకులు జనక్ ప్రసాద్ మరియు మంత్రి ,ఎమ్మెల్యే శ్రీధర్ బాబు. వీరిద్దరూ కలిసి సింగరేణిలో ఎన్నికలు జరిగితే ఏఐటీయూసీ గెలిచే అవకాశం ఉందని వచ్చిన ఇంటెలిజెన్స్ రిపోర్ట్ పట్టుకొని ప్రభుత్వ ఇంధన శాఖ ముఖ్యకార్యదర్శిని ప్రేరేపించి 13 . డిసెంబర్.2023న కేసు వేయించారనీ పేర్కొన్నారు. ఈ కేసులో తెలివిగా సింగరేణి యాజమా న్యాన్ని ఏఐటీయూసీని స్టేట్ లేబర్ డిపార్ట్మెంట్ ని, సెంట్రల్ లేబర్ డిపార్ట్మెంట్ ని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ మరియు తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నాయకుల్ని ప్రతివాదులుగా చేర్చారు. ఈరోజు కోర్టుకు హాజరైన సింగరేణి యాజమాన్యం కౌంటర్ దాఖలు చేయకుండా చేతులు ఊపుకుంటూ వచ్చింది. అలాగే ప్రతివాదిగా ఉన్న టీబీజీకేఎస్అడ్వకేట్ని పెట్టలేదు.ఎన్నికలు కావాలని పోరాటం చేస్తున్నామని ఫోజులు కొడుతున్న ఐ ఎన్ టి యూ సి గాని దాని నాయకులు గాని వారి తరుపున అడ్వకేట్ గాని హాజరు కాలేదు. కేవలం ఏఐటియూసికి తప్ప సింగరేణిలో ఏ కార్మిక సంఘానికి కూడా ఎన్నికలు పెట్టాలని లేదు.యాజమాన్యానికి కూడా ఎన్నికలు పెట్టాలని లేనట్టుగానే కనిపిస్తుంది. ఈ నేపథ్యంలో ఎన్నికలు జరగకుండా అడ్డుపడుతున్న ఐ ఎన్ టి యూ సి నాయకత్వాన్ని సింగరేణి కార్మిక వర్గం ప్రశ్నించాల్సి ఉంది . గనుల మీదికి రాకుండా బహిష్కరించాల్సి ఉంది. అలాగే ఇప్పటిదాకా సింగరేణిలో ఎన్నికలు పెట్టబోతున్నట్లుగా అన్ని పనులు ప్రారంభించిన సింగరేణి యాజమాన్యం, పరోక్షంగా ఎన్నికల వాయిదాకు ప్రభుత్వానికి సహకరిస్తూ ఇప్పటివరకు లేబర్ డిపార్ట్మెంట్ వారికి ఫైనలైజ్డ్ ఓటర్ లిస్టు ఇవ్వకుండా కోర్టు కేసు లో వచ్చే తీర్పును బట్టి ఓటర్ లిస్టు ఇస్తామని చెబుతున్నది.

# గుంపులు గుంపులుగా తిరుగుతున్న కుక్కలు



హనుమకొండ: వరంగల్‌లో కుక్కల బెడద తగ్గించేందుకు ప్రతి సంవత్సరం కోట్లు ఖర్చు చేస్తున్నా.. ప్రజలకు మాత్రం కుక్క కాట్లు తప్పడం లేదు. నగరంలో ఏ గల్లీలో చూసినా కుక్కలు గుంపులు గుంపులుగా తిరుగుతూ ప్రజలపై దాడులు చేస్తున్నాయి. నిత్యం ఎక్కడో చోట కుక్కలు దాడి చేయడం జరుగుతూనే ఉంది. సగటున నెలకు 600 మంది కుక్కకాటుతో ఎంజీఎంకు పరుగులు తీస్తున్నారు. గురువారం ఒక్క రోజే హనుమకొండ రెడ్డి కాలనీలో 35 మంది కుక్కకాటుకు గురయ్యారు. సాధారణ, చర్మవ్యాధులు ఉన్న కుక్కలను గుర్తించి చర్యలు తీసుకోవాల్సిన ఆఫీసర్లు నిర్లక్ష్యం చేయడం వల్లే రోజురోజుకు బాధితులు పెరిగిపోతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. గ్రేటర్ వరంగల్ పరిధిలోని 66 డివిజన్లలో మొత్తం 70 వేల వరకు కుక్కలు ఉన్నట్లు గతంలో ఆఫీసర్లు గుర్తించారు. కానీ ప్రస్తుతం 22 వేలు మాత్రమే ఉన్నాయని ఆఫీసర్లు చెబుతుండగా, ఇప్పటివరకు స్టెరిలైజేషన్ పూర్తైనవే 30 వేలకు పైగా ఉన్నాయి. దీంతో అసలు నగరంలో ఎన్ని కుక్కలు ఉన్నాయో ఆఫీసర్ల వద్దే సరైన సమాచారం లేకుండా పోయింది. ఒక్కో డివిజన్‌లో సుమారు వెయ్యి వరకు కుక్కలు ఉన్నాయని స్థానికులు చెబుతుండగా, ఇందులో 30 నుంచి 40 శాతం వరకు వివిధ రకాల వ్యాధులు సోకినవే ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. చెత్తకుప్పలు పేరుకుపోవడం, చికెన్, మటన్ వ్యర్థాలను తినడం వల్లే కుక్కలు వ్యాధుల బారిన పడుతున్నట్లు ఆఫీసర్లు చెబుతున్నారు. ఇలాంటి వాటిని పట్టుకొని ట్రీట్‌మెంట్, స్టెరిలైజేషన్ చేయించాల్సిన ఆఫీసర్లు పట్టించుకోవడం లేదు. అంతేగాకుండా ఇన్‌ఫెక్షన్ ఉన్న వాటికి, లేని వాటికి ఒకే చోట స్టెరిలైజేషన్ చేపట్టడం వల్ల రోగాల బారిన పడుతున్న కుక్కల సంఖ్య పెరిగిపోతోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. వరంగల్ నగరంలో కుక్కల నియంత్రణకు చింతగట్టు క్యాంప్ సమీపంలోని ఎస్సారెస్పీ కెనాల్ పక్కన 2018లో యానిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. అప్పటినుంచి 30 వేల కుక్కలకు స్టెరిలైజేషన్ పూర్తి చేసినట్లు లెక్కలు చెబుతున్నాయి. అయితే ఈ స్టెరిలైజేషన్ ప్రక్రియ చేపట్టే పనిని బల్దియా ఓ ప్రైవేట్ ఏజెన్సీకి అప్పగించింది. కుక్కలను పట్టుకొచ్చిన మొదటి రోజు అబ్జర్వేషన్, రెండో రోజు స్టెరిలైజేషన్, మూడో రోజు రేబిస్ వ్యాక్సిన్ వేయాల్సి ఉంటుంది. ఇలా ఒక రోజు 25 నుంచి 30 కుక్కలకు స్టెరిలైజేషన్ చేస్తుంటారు. అయితే ఈ సెంటర్‌లో కుక్కలు ఉన్నన్ని రోజులు వాటికి ఆహారం, సర్జరీ, సిబ్బంది వేతనాలు అన్నీ కలిపి ఒక్కో కుక్కకు దాదాపు రూ.800 చొప్పున బల్దియా సదరు ఏజెన్సీకి చెల్లిస్తోంది. గత ఐదేండ్లలో 30,719 కుక్కలకు స్టెరిలైజేషన్ చేయగా.. దాదాపు రూ.2.5 కోట్లు చెల్లించారు. ఇంత పెద్ద మొత్తంలో నిధులు ఖర్చు చేసినా కుక్కల సంఖ్యను నియంత్రించకపోవడం పట్ల విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. స్టెరిలైజేషన్ చేసిన కుక్కలనే మళ్లీ మళ్లీ తీసుకెళ్తూ నిధులను గాయబ్ చేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

# స్వరాష్ట్రంలోనే గ్రామాల అభివృద్ధి



జడ్చర్ల, : తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాకే గ్రామాలలో అభివృద్ధి జరిగిందని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, జడ్చర్ల డాక్టర్ సి.లక్ష్మారెడ్డి అన్నారు. మండలంలోని నెక్కొండ గ్రామంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో 2014 కంటే ముందు, ఆ తర్వాత జరిగిన అభివృద్ధిపై చర్చ జరగాలన్నారు. ప్రతీ గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం, పల్లె ప్రకృతివనం, వైకుంఠధామం, హరితహారం కార్యక్రమంలో మొక్కలు నాటడం, ప్రతీ గ్రామ పంచాయతీకి ట్రాక్టర్ కొనుగోలుతో పాటు గ్రామాలలో పచ్చదనం, పారిశుధ్యానికి ప్రాధాన్యం ఇచ్చినట్లు తెలిపారు.

తెలంగాణలోని గ్రామ పంచాయతీలకు జాతీయస్థాయి అవార్డులు వచ్చాయన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ, యాదవ కమ్యూనిటీ భవనాన్ని ప్రారంభించారు. ఎస్సీ కమ్యూనిటీ భవనం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్యామలమ్మ, జడ్పీ వైస్‌చైర్మన్ కోడ్గల్ యాదయ్య, బీఆర్ఎస్ పార్టీ నాయకులు బృందం గోపాల్, ఇమ్ము, శంకర్‌నాయక్, రఘుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. కార్మికుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని, అందుకు ఎంతో కృషి చేసిందని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, జడ్చర్ల డా. సి.లక్ష్మారెడ్డి అన్నారు. సందర్భంగా బీఆర్ఎస్ కేవీ కార్యాలయం ప్రాంగణంలో కార్మికవిభాగం జెండాను ఆవిష్కరించారు. నాయకులు శ్రీనివాస్‌యాదవ్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# పర్మిషన్ లేని లేఅవుట్లలో ప్లాట్లు కొనొద్దు



వరంగల్ : జీడబ్ల్యూఎంసీ పరిధిలో పర్మిషన్ లేని లేఅవుట్లలో ప్లాట్లు కొనొద్దని మేయర్ గుండు సుధారాణి సూచించారు. అక్రమ లేఅవుట్లలో ఎలాంటి నిర్మాణాలు జరగకుండా ఆఫీసర్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డిప్యూటీ కమిషనర్లు, ప్లానింగ్ ఆఫీసర్లతో బల్దియా ఆఫీస్‌లో నిర్వహించిన మీటింగ్‌లో ఆమె మాట్లాడారు. టీఎస్ బీపాస్ అప్లికేషన్లను పెండింగ్‌లో పెట్టకుండా 21 రోజుల్లోగా పర్మిషన్ ఇవ్వాలని సూచించారు. అనుమతి లేని లేఅవుట్లు, బఫర్ జోన్లలో నిర్మించే భవనాలు, డీవియేషన్ల వివరాలపై అధికారులకు తెలియజేసి ప్రాథమిక దశలోనే తొలగించాలని సూచించారు. బఫర్ జోన్లలో నిర్మాణాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత టౌన్ ప్లానింగ్ ఆఫీసర్లపైనే ఉందన్నారు. బల్దియా పరిధిలోని ప్రభుత్వ స్థలాలను వెంటనే గుర్తించి ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సమీక్షలో ఇన్‌చార్జి అడిషనల్ కమిషనర్ అనిస్ ఉర్ రషీద్, డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసరెడ్డి, డీసీపీ ప్రకాశ్‌రెడ్డి, ఏసీపీలు శ్రీనివాస్, బషీర్, సుష్మా పాల్గొన్నారు. అనంతరం బల్దియా హెడ్ ఆఫీస్‌లో నిర్వహించిన ప్రజావాణికి హాజరై ప్రజల నుంచి ఫిర్యాదులు తీసుకున్నారు. అలాగే 29వ డివిజన్ సుశీల్ గార్డెన్ సమీపంలో పర్యటించి మురుగునీరు రోడ్డు మీదకు చేరకుండా చూడాలని ఆదేశించారు. సుశీల్ థియేటర్ ప్రాంతంలో డ్రైనేజీలు నిర్మించాలని సూచించారు.

# హరితహారం లక్ష్య సాధనకు ప్రణాళికలు సిద్ధం



కరీంనగర్ : హరితహారం కార్యక్రమంలో భాగంగా జిల్లావ్యాప్తంగా మొక్కలు నాటేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని కలెక్టర్ ఆర్వీ కర్ణన్ అధికారులకు సూచించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో హ రితహారం, పల్లె ప్రకృతి వనం, ఉపాధిహామీ పనులు, కంటి వెలుగు, ఆరోగ్య మహిళ కార్యక్రమాలపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటేందుకు అనువైన ప్రదేశాలను గుర్తించి, నిర్దేశించిన 43 లక్షల 70 వేల లక్ష్యాన్ని అధిగమించాలని సూచించారు. బ్లాక్ ప్లాంటేషన్, బండ్ ప్లాంటేషన్, కమ్యూనిటీ ప్లాంటేషన్, అదనపు ప్రకృతి వనాలను, రోడ్లకు ఇరువైపులా అవసరమైన ప్రతి ప్రదేశంలో మొక్కలు నాటడానికి స్థలాలను గుర్తించి అంచనాలు తయారు చేసుకోవాలన్నారు. కంటి వెలు గు కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహించాలని, అకాల వర్షాలతో సమస్యలు ఎదురవకుండా తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. భవన, ఇతర నిర్మాణ కార్మికులు హెల్త్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆర్వీ కర్ణన్ సూచించారు. మే డే సందర్భంగా కృషి భవన్‌లో సీఎస్‌సీ హెల్త్‌కేర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కార్మిక ఆత్మీయ సం బరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భవన, ఇతర నిర్మాణ కార్మికుల కోసం మూడు రోజులపాటు వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామన్నారు. కార్మికశాఖ డిప్యూటీ కమిషనర్ రమేష్‌బాబు మాట్లాడుతూ గుర్తింపు కార్డులు ఉన్న భవన నిర్మాణ కార్మికులకు కార్మిక ఆత్మీయ సంబరాల్లో భాగంగా నుంచి 3 వరకు సీఎస్సీ ఆధ్వర్యంలో 3,200 విలువ గల ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. భవన నిర్మాణ కా ర్మికుల సంక్షేమ బోర్డు సంక్షేమ పథకాలు సహజ మరణం కింద ఒకరికి 1,30,038 రూపాయల చొప్పున మొత్తం 20 మంది లబ్ధిదారులకు 26,00,769 రూపాయలు వారి ఖాతాల్లో జమ చేశామని, ప్రసూతి లబ్ధి కింద 161 మందికి 48,36,118 రూపాయలు, వివాహ కానుక కింద 42 మందికి 12,61,596 రూపాయలు జమ చేశామని తెలిపారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందించారు. జిల్లా హ్యాండ్లూమ్ శాఖాధికారి జి సంపత్ జౌళిశాఖలోని 118 మంది లబ్ధిదారులకు 8,44,000 రూపాయల చెక్కును కార్మికులకు అందించారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో ప్రియాంక, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, జిల్లా చేనేత శాఖ అధికారి సంపత్‌కుమార్, ఏఎస్‌సీ హెల్త్ కేర్ కో ఆర్డినేటర్ బాబ, సహాయ కార్మిక కమిషనర్ ఎం కోటేశ్వర్లు, కార్మిక శాఖాధికారులు నజీర్ అహ్మద్, డి చక్రధర్ రెడ్డి, డి చందన పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో బయటపడ్డ విభేదాలు..?




జనగామ,: జనగామ జిల్లా కాంగ్రెస్ లీడర్ల మధ్య ఇంతకాలం అంతర్గతంగా ఉన్న విభేదాలు గురువారం రచ్చకెక్కాయి. మాజీ , టీపీసీసీ సభ్యుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిని సస్పెండ్ చేస్తున్నట్లు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాసాన్‌పల్లి లింగాజి ప్రకటించారు. దీంతో తనను సస్పెండ్ చేసే అధికారం ఆయనకు లేదని, మతిస్థిమితం లేకుండా మాట్లాడుతున్నారని కొమ్మూరి ఫైర్ అయ్యారు. సీఎల్పీ లీడర్ భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ జిల్లాలోకి ప్రవేశిస్తున్న సమయంలో లీడర్ల మధ్య గొడవలు జరగడంతో కేడర్ అమయోమయానికి గురవుతున్నారు. జనగామ జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాసా న్ పల్లి లింగాజీ స్థానికంగా మీడియాతో మాట్లాడారు. పార్టీ కమిటీలకు సమాచారం ఇవ్వకుండా ఇష్టారాజ్యంగా కార్యక్రమాలను చేపడుతున్నందున క్రమశిక్షణ ఉల్లంఘన కింద కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిని సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. ఆయనపై హైకమాండ్‌కు, క్రమశిక్షణా సంఘానికి, జిల్లా నాయకత్వానికి అనేక ఫిర్యాదులు అందాయని, పలుమార్లు హెచ్చరించినా తన పద్ధతి మార్చుకోవడం లేదన్నారు. ఆయన ఇప్పటికే పలు పార్టీలు మారాడని, ఆయన తీరుతో పార్టీకి నష్టం కలిగేలా ఉందన్నారు. జనగామ నియోజకవర్గంలో వర్గాలు లేవని పొన్నాల లక్ష్మయ్య నాయకత్వంలోనే ముందుకు సాగనున్నట్లు చెప్పారు. సమావేశంలో చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి, ధర్మపురి శ్రీనివాస్, ఎండీ.మాజీద్, మూడావత్ సంపత్‌నాయక్, ప్రవీణ్, నారాయణరెడ్డి పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీని భ్రష్టు పట్టించాలని కుట్ర చేస్తున్న టీపీసీసీ మాజీ చీఫ్ పొన్నాల లక్ష్మయ్యను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ సీనియర్లు హైకమాండ్ కు ఫ్యాక్స్ చేశారని మాజీ కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి చెప్పారు. గురువారం సాయంత్రం జనగామలో మీ డియాతో మాట్లాడారు.

## పరీక్షలతో సరి.. శస్త్ర చికిత్సల మాటేదీ

నారాయణపేట :రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టి రెండో విడత కంటివెలుగు కార్యక్రమం జిల్లాలో మొక్కుబడిగా సాగుతోంది. పట్టణాలు, గ్రామాల్లో ఏర్పాటు చేసిన శిబిరాల్లో కేవలం కంటి పరీక్షలు చేయడం తప్ప శస్త్ర చికిత్సల మాటే లేకపోవడంతో దృష్టిలోపం ఉన్నవారు నిరుత్సాహానికి గురవుతున్నారు. అవసరం ఉన్న అందరికీ కళ్లద్దాలు కూడా అందించడం లేదని విమర్శిస్తున్నారు. కేవలం పరీక్షలు చేయడానికే ప్రత్యేక శిబిరాలు ఎందుకంటూ పెదవి విరిస్తున్నారు. జిల్లాలో ఈ ఏడాది జనవరి 18న కంటివెలుగు కార్యక్రమం ప్రారంభించారు. మొత్తం 24 శిబిరాలు ఏర్పాటు చేసి కంటి పరీక్షలు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ సెలవు దినాలు, శని, ఆదివారాలు మినహా అన్ని పని దినాల్లో కంటి వెలుగు కార్యక్రమం కొనసాగిస్తున్నారు. దగ్గరి చూపు సమస్య ఉన్నవారికి వెంటనే అద్దాలు పంపిణీ చేస్తున్నారు.

# ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం పెంచాలి...



బుచ్చెయ్యపేట : ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం పెంపునకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి సూచించారు. ఆయన ఎల్ బీపీ అగ్రహారంలో శాంతి ఆయిల్ పామ్ ఇండస్ట్రీస్ ఫ్యాక్టరీని పరిశీలించారు. నర్సరీలో పెంచుతున్న ఆయిల్ పామ్ మొక్కలతో పాటు ఫ్యాక్టరీ క్రషింగ్‌ను పరిశీలించారు. గత సీజన్‌లో ఆయిల్ పామ్ మొక్కలను ఎన్ని హెక్టార్లలో సరఫరా చేశారని ప్రశ్నించారు. 2022 ఏప్రిల్ నుంచి 23 మార్చి వరకు 110 హెక్టార్లలో సాగుకు 13,750 ఆయిల్ పామ్ మొక్కలను సరఫరా చేశామని జిల్లా ఉద్యానవనశాఖాధికారి ప్రభాకర్ తెలిపారు. ఈ సీజన్‌లో 15 వేల మొక్కలు సాగుకు సరఫరా చేయనున్నామన్నారు. ఫ్యాక్టరీ రోజు వారీ క్రషింగ్ సామర్థ్యం ఎంతని ప్రశ్నించారు. పూర్తి స్థాయిలో రోజువారీ క్రషింగ్ చేయడానికి తగినంతగా ఆయిల్ పామ్ గెలలు సరఫరా కావడం లేదని, పూర్తి స్థాయిలో క్రషింగ్‌కి ప్రస్తుతం సాగవుతున్న 2వేల హెక్టరులతో పాటు అదనంగా మరో 6 నుంచి 7 వేల హెక్టర్లలో ఆయిల్ పామ్ సాగు పెంచవలసి ఉందని ఇండస్ట్రీస్ ఫీల్డ్ మేనేజర్ మోహన్, సీడ్స్ మేనేజర్ శ్రీనివాస్ తెలిపారు. సాగు విస్తీర్ణం పెంపునకు తగిన చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. వ్యవసాయ శాఖ ఏర్పాటు చేసిన యాంత్రీకరణ సాగుకు మంజూరైన సాగు యంత్రాల స్టాల్‌ను కలెక్టర్ పరిశీలించారు. మండలంలో కోతుల సమస్య నివారించాలని జిల్లా కలెక్టర్‌ను రైతులు కోరారు. ఎల్‌బీపీ అగ్రహారంలో కలెక్టర్‌ను కలిసిన రైతులు లోపూడి, బంగారుమెట్ట, ఎల్‌బీపీ అగ్రహారం, చినఅప్పన్నపాలెం, పి.భీమవరం, కొండెంపూడి, పొట్టిదొరపాలెం, కోమళ్లపూడి, గంటికొర్లాం, బుచ్చెయ్యపేట, దిబ్బిడి, వడ్డాది, విజయరామరాజుపేట తదితర గ్రామాల్లో కోతులు ఏటా వేలాది ఎకరాల్లో పంటలను నాశనం చేస్తున్నాయని వాపోయారు. ఈ సమస్యను పరిష్కరించి ఆదుకోవాలని కోరారు.

## ఐదేళ్లలో 1.4 కోట్ల

# ఉద్యోగాలు ఫట్ : డబ్ల్యుఇఎఫ్ నివేదిక



జెనివా : వచ్చే ఐదేళ్లలో 1.4 కోట్ల ఉద్యోగాలు పోవచ్చని వరల్డ్ ఎకనామిక్ ఫోరం (డబ్ల్యుఇఎఫ్) అంచనా వేసింది. కృత్రిమ మేధ, బిగ్ డేటా, క్లౌడ్ కంప్యూటింగ్, ఇతర ఆధునిక టెక్నాలజీ వల్ల కార్మికుల మార్కెట్‌లో పెను మార్పులు చోటు చేసుకోవచ్చని విశ్లేషించింది. అన్ని రంగాల్లోని ఉద్యోగులకు ప్రమాదంపొంచి ఉందని పేర్కొంది. వచ్చే ఐదేళ్లలో దాదాపు 44 శాతం మంది ఉద్యోగుల నైపుణ్యాలకు కాలం చెల్లనుందని తెలిపింది. 800 కంపెనీల్లోని 1.1 కోట్ల మంది కార్మికులపై ఈ సర్వే చేపట్టినట్లు తెలిపింది. 'ఫ్యూచర్ ఆఫ్ జాబ్స్' పేరిట విడుదల చేసిన ఈ రిపోర్ట్ ప్రకారం.. 2027 నాటికి 8.3 కోట్ల ఉద్యోగాలు పోనున్నాయి. ఇదే సమయంలో కొత్తగా6.9కోట్ల ఉద్యోగాలు రానున్నాయి. నికరంగా 1.4 కోట్ల ఉద్యోగులు అంటే మొత్తం పని వాళ్లలో రెండు శాతం మంది ఉపాధి పోనుంది. ప్రస్తుత దశాబ్దం ఆరంభంలోనే ఉద్యోగాల కల్పనకు కరోనా, ఆటోమేషన్ రూపంలో పెద్ద సవాళ్లు ఎదురయ్యాయి. వచ్చే ఐదేళ్లలో ప్రపంచవ్యాప్తంగా దాదాపు పావు వంతు ఉద్యోగాల్లో మార్పులు చోటుచేసుకోవచ్చు.

ద్రవ్యో ల్బణం ఆర్థిక వృద్ధిలో మందగమనం, సరఫరా కొరతలు సవాల్ విసురు తాయి. వ్యాపారాల్లో మార్పులు పూర్తిగా నూతన సాంకేతికతల అమలుపైనే ఆధారపడతాయి. వచ్చే ఐదేళ్లలో 75శాతం కంపెనీలు బిగ్ డేటా, క్లౌడ్ కంప్యూటింగ్, కృత్రిమ మేధను ఉపయోగించుకోనున్నాయి. పునరు త్పాదక ఇంధన ఇంజినీర్లు, సౌర ఇంధన స్థాపన, వ్యవస్థల రంగాలల్లో ఇంజనీర్లకు డిమాండ్ పెరగనుంది.

ఆటోమేషన్ దెబ్బతో బ్యాంక్‌ల్లో నగదు లెక్కించే క్లర్కు పోస్టులు, పోస్టల్ సేవల్లోని క్లర్కులు, టికెట్ క్లర్కులు, డేటా ఎంట్రీ క్లర్క్ ఉద్యోగాల్లో భారీగా తొలగింపులు చోటు చేసుకోనున్నాయి. విద్యా, వ్యవసాయం, డిజిటల్ కామర్స్, వాణిజ్య రంగాల్లో ఉద్యోగాల కల్పన నమోదు కానుంది.

## ఫిలీప్పీన్స్‌లో విద్యుత్ అంతరాయం...

# డజన్లకొద్దీ విమానాలు రద్దు



మనీలా : ఫిలీప్పీన్స్‌లోని అతిపెద్ద అంతర్జాతీయ విమానాశ్రయం మనీలా విమానాశ్రయంలో విద్యుత్ అంతరాయం వల్ల డజన్ల కొద్దీ విమానాలు రద్దయ్యాయి. ఈ మేరకు సమాచారాన్ని విమానాశ్రయ అధికారులు వెల్లడించారు. పవర్ కట్ వల్ల దేశీయ సిబూ పసిఫిక్ విమానాలు సుమారు 40,టెర్మినల్ 3 రద్దైనట్లు అధికారులు తెలిపారు. అయితే విద్యుత్ అంతరానికి గల కారణాలను స్పష్టంగా చెప్పకుండా.. విమానాలు రద్దయ్యే అవకాశమున్నట్లు మనీలా నినోరు అక్వినో ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ ఫేస్‌బుక్‌లో ఓ ప్రకటనను విడుదల చేసింది. ప్రస్తుతం విమానాశ్రయంలో ఎయిర్‌లైన్, ఇమ్మిగ్రేషన్ కంప్యూటర్‌లు పాక్షికంగా పనిచేస్తాయి. కానీ వచ్చిపోయే ప్రయాణీకులకు సేవలందించే విధంగా కంప్యూటర్‌లు పనిచేయడం లేదు. దీంతో ప్రయాణీకులు తమ ప్రయాణాలను తాత్కాలికం గా వాయిదా వేసుకోవాలని మనీలా విమానాశ్రయం విడుదల చేసిన ప్రకటన తెలిపింది. ఈ విమానాల రద్దు వల్ల.. ఈ వారాంతంలో.. సందర్భంగా వచ్చిన సెలవుల రీత్యా బయటకు వెళ్లిన ప్రయాణీకులు తిరిగి తమ ఇళ్లకు చేరుకోవడానికి వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మనీలా ఎలక్ట్రిక్ కంపెనీ విద్యుత్ అంతరాయానికి గల కారణాల్ని పరిశీలిస్తున్నట్లు ఎయిర్‌పోర్ట్ ఆపరేటర్లు వెల్లడించారు. అయితే సెబు విమానాల్లో వెళ్లే ప్రయాణీకులకు ఆ విమానాలు రద్దు అవ్వడం వల్ల టికెట్ బుక్ చేసుకున్న వారి డబ్బును సెబూ విమానయాన సంస్థ తిరిగి చెల్లించనుంది. కాగా, బాధిత ప్రయాణీకులకు సహాయం చేస్తూనే విమానాశ్రయంలో'సాధ్యమైనంత త్వరగా విద్యుత్ కార్యకలాపాలనుతిరిగి పునరుద్ధరించాలని రవాణా కార్యదర్శి జైమ్ బటిస్టాను ఫిలిప్పిన్స్ ప్రెసిడెంట్ జూనియర్ ఫెర్డినాండ్ మార్కోస్ ఆదేశించినట్లు అధ్యక్ష కార్యాలయం విడుదల చేసిన ప్రకటన తెలిపింది.

# అమెరికా నిర్ణయాన్ని తిరస్కరించిన వెనిజులా అధ్యక్షుడు..



కారకాస్ : సిట్‌గో ఆయిల్ కంపెనీపై అమెరికా నిర్ణయాన్ని వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మదురో తిరస్కరించారు. ప్రభుత్వం యాజమాన్యంలోని పిడివిఎస్ఎ అనుబంధ సంస్థ సిట్‌గోను ప్రతిపక్షాల యూనిటరీ రంగానికి బదిలీ చేయాలన్న అమెరికా నిర్ణయాన్ని ఖండించారు. కారకాస్‌లో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న మదురో మాట్లాడుతూ.. ఈ నిర్ణయం వెనిజులా ప్రభుత్వాన్ని వంచించడమేనని అన్నారు. బగోటాలో సమావేశమైన అంతర్జాతీయ సదస్సు, వెనిజులాకు వ్యతిరేకంగా ఆంక్షలను ఎత్తివేయాలన్న ఏకగ్రీవ అభ్యర్థన ముఖంపై చెంపదెబ్బ అని అన్నారు. వెనిజులా ప్రజలందరి తరపున తాము సిట్‌గో ఆయిల్ కంపెనీ దోపిడీని తిరస్కరిస్తున్నామని అన్నారు. అమెరికాలో 10,000 కన్నా అధికమైన గ్యాసోలీన్ పంపులతో 8 బిలియన్ డాలర్ల కన్నా ఎక్కువ దోచుకుంటోందని, అలాగే ఏడాదికి 1 బిలియన్ డాలర్ కన్నా అధికంగా ఇచ్చే కంపెనీని దోచుకోవడమేనని .. ఈ నిర్ణయాన్ని సార్వభౌమాధికార దేశమైన వెనిజులా వ్యతిరేకిస్తోందని మదురో ఆగ్రహం వ్యక్తం చేశారు. గతేడాది అక్టోబర్‌లో డెలావేర్ (తూర్పు అమెరికా) జిల్లా న్యాయమూర్తి లియోనార్డ్ స్టార్క్ సిట్‌గో పెట్రోలియం మాతృసంస్థ షేర్ల వేలం కోసం షెడ్యూల్‌ను ఆమోదిం చారు. 2019 నుండి వెనిజులాపై అమెరికా ఆంక్షలు అధికమయా యి. అప్పటి నుండి వెనిజులా ప్రభుత్వం చర్చల కోసం పిలుపునిస్తోంది.

# రింకుకి చాన్స్ దక్కలేదే?

గత కొంతకాలం నుంచి భారత క్రికెట్లో తెగ మారుమోగిపోతున్న పేరు రింకు సింగ్. ఈ ఏడాది జరిగిన ఐపీఎల్ సీజన్ ద్వారా అందరి దృష్టి తన వైపుకు తిప్పుకున్న ఈ యువ ఆటగాడు..ఇక భారత సెలెక్టర్ల చూపును కూడా ఆకర్షించాడు. ఈ క్రమంలోనే అతి తక్కువ సమయంలోనే టీమ్ ఇండియాలో ఛాన్స్ దక్కించుకున్నాడు. ఇక భారత జట్టులోకి వచ్చిన తర్వాత కూడా ఐపీఎల్ తరహాలోనే బ్యాటింగ్ విధ్వంసం కొనసాగిస్తూ ఇక భారత జట్టులో సెంటర్ ఆఫ్ అట్రాక్షన్ గా మారిపోతున్నాడు అని చెప్పాలి. అంతేకాదు టీమిండియాని ఎన్నో రోజులుగా వేధిస్తున్న ఫినిషర్ పాత్రకు తానే సరైన ఆటగాడిని అన్న విషయాన్ని తన అటు తీరుతో నిరూపిస్తున్నాడు రింకు సింగ్. ఇక ప్రస్తుతం భారత జట్టు టి20 ఫార్మాట్లో ఆడుతున్న ప్రతి సిరీస్ లోను రింకు చాన్స్ దక్కించుకుంటూ ఉన్నాడు అని చెప్పాలి. అయితే ఇక ప్రస్తుతం భారత జట్టు సౌత్ఆఫ్రికా పర్యటనలో ఉండగా t20 సిరీస్ ముగించుకుంది. ఇక ఇటీవల వన్డే సిరీస్ కూడా ప్రారంభించింది అన్న విషయం తెలిసిందే. కేఎల్ రాహుల్ సారథ్యంలో బరిలోకి దిగిన టీమిండియా జోహాన్నస్ బర్గ్ వేదికగా మొదటి వన్డే మ్యాచ్ ఆడింది. ఇక ఈ మ్యాచ్ లో సౌత్ ఆఫ్రికా ను చిత్తుగా ఓడించింది భారత జట్టు. మొదటి బ్యాటింగ్ చేసిన సౌతాఫ్రికాను 116 పరుగులకే చాప చుట్టేసేలా బౌలింగ్ విభాగం చెలరేగిపోయింది. ఇక తర్వాత స్వల్ప లక్ష్యాన్ని బ్యాట్స్మెన్లు అలవోకగా చేదించారు. అయితే ఇటీవల టీ20లలో సిక్సర్లు ఫోర్లతో చెలరేగిపోతున్న రింకూ సింగ్ కి ఇక సౌత్ ఆఫ్రికా



తో జరుగుతున్న మొదటి వన్డే మ్యాచ్లో ఓడిఐ అరంగేట్రం కూడా ఖాయమని అభిమానులు అందరూ కూడా అనుకున్నారు. కానీ ఊహించనీ రీతిలో మొదటి మ్యాచ్లో అతనికి చోటు తగ్గలేదు. దీంతో రింకు అభిమానులు అందరూ కూడా నిరాశలో మునిగిపోయారు అని చెప్పాలి. అయితే అంతకు ముందు జరిగిన టి20 సిరీస్ లో రెండు మ్యాచ్లలో రింగు సింగ్ రాణించాడు. సిక్సర్లు ఫోర్లతో చెలరేగిపోయాడు. అయితే సంజూ శ్యాంశన్ కు బదులు తుది జట్టులో రింకు అరంగేట్రం ఉంటుందని భావించినప్పటికీ అవకాశం దక్కలేదు. మరి మిగిలి ఉన్న మరో రెండు మ్యాచ్లలో రింకు వన్ డేల అరంగేట్రం ఉంటుందో లేదో చూడాలి మరి.

# కేఎల్ రాహుల్.. అరుదైన రికార్డ్?

వరల్డ్ క్రికెట్లో అరవీర భయంకరమైన జట్టుగా పేరు సంపాదించుకున్న సౌత్ ఆఫ్రికా జట్టును ఓడించడం అంటే అంత సులువైన విషయం కాదు. ప్రతి ఫార్మాట్లో కూడా అత్యుత్తమ ప్రదర్శన చేసే ఈ జట్టు ఇక ఈ మధ్యకాలంలో మాత్రం ఎందుకో చెక్కుదగ్గ ప్రదర్శన చేయడం లేదు. ఈ క్రమంలోనే వరుస ఓటములతో తీవ్రస్థాయిలో నిరాశ పరుస్తూ వస్తుంది. అయితే విదేశీ పర్యటనల్లో సౌత్ ఆఫ్రికా ప్రస్థానం ఎలా ఉన్నా ఇక సఫారీ గడ్డపై ఆ జట్టు ను ఓడించడం అంత సులువైన విషయం కాదు.ఏకంగా సౌత్ ఆఫ్రికా గడ్డపై ఉండే బౌన్సి పిచ్ లపై సౌత్ ఆఫ్రికా ప్లేయర్లు చెలరేగిపోతూ ఉంటారు. ప్రత్యర్థులకు ముచ్చెమటలు పట్టిస్తూ ఉంటారు అని చెప్పాలి. అయితే అలాంటి సౌత్ఆఫ్రికాను వారి సొంత గడ్డమీద ఇటీవల టీమిండియా జట్టు ఓడించి అదరగొట్టేసింది. ఏకంగా భారత బౌలర్లు చెలరేగి పోవడంతో 116 పరుగులకే కుప్పకూలిపోయింది సౌత్ ఆఫ్రికా. బ్యాటింగ్ విభాగం ఇక ఆ తర్వాత స్వల్ప లక్ష్యాన్ని అలవోకుగా చేదించి మొదటి మ్యాచ్లో ఘనవిజయాన్ని అందుకుంది టీం ఇండియా. అయితే ఈ మ్యాచ్ కి కేఎల్ రాహుల్ సారథిగా వ్యవహరించాడు అన్న విషయం తెలిసిందే. దీంతో కెప్టెన్ గా రాహుల్ ఒక అరుదైన రికార్డు సృష్టించాడు. ఇప్పుడు వరకు ఎన్నోసార్లు పింక్ జెర్సీలో బరిలోకి దిగింది సౌత్ ఆఫ్రికా. ఇలా పింకు జెర్సీలో బరిలోకి దిగిన ఎన్నడూ కూడా ఓడిపోలేదు. అరవీర భయంకరమైన ప్రదర్శన చేసింది. కానీ మొదటిసారి ఆ జట్టుకు పింక్ జెర్సీలో పరాజయం ఎదురైంది. ఇలా పింక్ జెర్సీలో బరిలోకి




దిగిన సౌత్ ఆఫ్రికా జట్టుపై వన్డే మ్యాచ్ లో విజయం సాధించిన తొలి భారతీయ కెప్టెన్గా కేఎల్ రాహుల్ నిలిచాడు. సాధారణంగా అయితే పింక్ జెర్సీలో మ్యాచ్ అంటే చెలరేగి ఆడే సఫారీలు ఇటీవల భారత్తో జరిగిన మ్యాచ్లో మాత్రం చతికిలబడ్డారు. దీంతో సౌత్ ఆఫ్రికా చేసిన 116 పరుగుల టార్గెట్ ను ఎంతో అలవోకగా బద్దలు కొట్టింది టీమిండియా.

# పాక్ వల్ల కాదు.. ఆసిస్ ను ఓడించేది ఆ ఒక్క జట్టే?



వరల్డ్ టెస్ట్ ఛాంపియన్షిప్ పోరులో భాగంగా ప్రస్తుతం అన్ని టీమ్స్ కూడా వరుసగా టెస్ట్ సిరీస్ లతో బిజీబిజీగా ఉన్నాయి అన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే భారత దయాతి దేశమైన పాకిస్తాన్ జట్టు ప్రస్తుతం ఆస్ట్రేలియా పర్యటనలో ఉంది.ఈ క్రమంలోనే ఇటీవల పాకిస్తాన్, ఆస్ట్రేలియా మధ్య పెర్త్ వేదికగా జరిగిన తొలి టెస్ట్ మ్యాచ్ ముగిసింది. అయితే ఈ మ్యాచ్లో పాకిస్తాన్ జట్టుకు ఘోర పరాభవం ఎదురయింది అని చెప్పాలి. 471 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన పాకిస్తాన్ 89 పరుగులకే ఆల్ అవుట్ అయింది. దీంతో 360 పరుగుల భారీ తేడాతో ఆస్ట్రేలియా విజయం సాధించింది. ఈ క్రమంలోనే చెత్త ప్రదర్శన చేసి ఘోర పరాభవాన్ని చవిచూసిన పాకిస్తాన్ జట్టుపై తీవ్రస్థాయిలో విమర్శలు వస్తున్నాయి అని చెప్పాలి. ఈ క్రమంలోనే మాజీ ప్లేయర్ వాన్ సోషల్ మీడియా వేదికగా పాకిస్తాన్ జట్టుపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. కంగారులను సొంత గడ్డపై కంగారు పెట్టించాలి అంటే అది కేవలం ఒక టీమిండియా కు మాత్రమే సాధ్యమవుతుంది అంటూ పేర్కొన్నాడు. ఆస్ట్రేలియా ఆటగాళ్లు ఎలాంటి పరిస్థితుల్లోనైనా సరే మెరుగ్గా రాణించగలరు. 500 వికెట్ల క్లబ్ లో చేరినందుకు నాథన్ లియోన్ కి శుభాకాంక్షలు. ప్రస్తుత పరిస్థితుల దృశ్య ఆస్ట్రేలియా జట్టును వారి సొంత గడ్డమీద ఓడించాలి అంటే అది కేవలం టీమిండియా కు మాత్రమే సాధ్యమవుతుంది అంటూ మైకేల్ వాన్ సోషల్ మీడియా వేదికగా రాసుకొచ్చాడు. అయితే వాన్ చెప్పినట్లుగానే గడిచిన కొన్నేళ్లలో ఆస్ట్రేలియాకు వారి సొంత గడ్డం మీదే చుక్కలు చూపించిన ఘనత అటు భారత జట్టుకు ఉంది అని చెప్పాలి. ఏకంగా వరుసగా రెండుసార్లు బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని దక్కించుకుంది టీం ఇండియా.2018 – 19 లో ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్ళినప్పుడు నాలుగు టెస్టులు ఆడి 2–1 సిరీస్ కైవసం చేసుకుంది. 2020–21 సీజన్ లోను ఇదే సీన్ రిపీట్ అయింది అని చెప్పాలి.

# ఈ సారైనా ఆ లోటు పూడేనా?



గత ఐపీఎల్ వేలంలో పంజాబ్ కింగ్స్ జట్టు ఇంగ్లండ్ ఆల్ రౌండర్ సామ్ కరన్ రికార్డు ధర రూ.18.50 కోట్లకు కొనుగోలు చేసింది. ఈ కారణంగా సామ్ కరాన్ IPL చరిత్రలోనే అత్యంత ఖరీదైన ఆటగాడిగా మారాడు.అయితే, IPL 2023 లో ఆశించిన రీతిలో రాణించలేకపోయాడు. అందుకే ఈ సంవత్సరం వేలానికి ముందు పంజాబ్ కింగ్స్ అతనిని విడుదల చేసింది. ఇది కాకుండా పంజాబ్ కింగ్స్ ఈ ఏడాది మరో ఖరీదైన భారత ఆటగాడు షారుక్ ఖాన్ను కూడా విడుదల చేసింది. మరి ఈ ఏడాది వేలంలో పంజాబ్ కింగ్స్ ఎలాంటి వ్యూహాన్ని అనుసరిస్తుందో చూడాలి. ఐపీఎల్ 2024 కోసం డిసెంబర్ 19న దుబాయ్లో వేలం నిర్వహించనున్నారు. భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం 1 గంటలకు వేలం ప్రారంభమవుతుంది.ఈ వేలంలో పంజాబ్ కింగ్స్ వద్ద రూ.29.10 కోట్లు మిగిలాయి.ఈ వేలానికి ముందు వారు 17 మంది ఆటగాళ్లను రిటైన్ చేసుకున్నారు. కేవలం ఐదుగురు ఖరీదైన ఆటగాళ్లను మాత్రమే విడుదల చేశారు. దీంతో ప్రస్తుతం పంజాబ్ కింగ్స్ వద్ద మొత్తం 8 స్లాట్లు మిగిలి ఉన్నాయి. అందులో విదేశీ స్లాట్ల సంఖ్య కేవలం 2 మాత్రమే. పంజాబ్ కింగ్స్ జట్టు తమ జట్టులో విదేశీ స్పిన్నర్ను చేర్చుకోవడానికి ప్రయత్నించవచ్చు. అయితే, రాహుల్ చాహర్, హర్ప్రీత్ బ్రౌన్ రూపంలో ఇద్దరు భారత ఆటగాళ్ల రూపంలో స్పిన్ ఎంపికలు ఉన్నాయి. కానీ, వారిద్దరూ చాలా ఎక్కువ ఎకానమీ రేట్లు కలిగి ఉండడంతో, పంజాబ్ కింగ్స్ అయోమయంలో పడింది. ఈ క్రమంలో తక్కువ ఎకానమీ రేట్ కలిగిన మంచి స్పిన్ బౌలర్ కోసం ఆ జట్టు చూస్తోంది. ఇంగ్లాండ్కు చెందిన ఆదిల్ రషీద్, న్యూజిలాండ్కు చెందిన రచిన్ రవీంద్ర లేదా శ్రీలంకకు చెందిన వనిందు హసరంగా వంటి ఆటగాళ్లను దక్కించుకునేందుకు పంజాబ్ జట్టు ఎదురుచూస్తోంది. ఈ వేలానికి ముందు పంజాబ్ కింగ్స్ జట్టు అత్యంత ఖరీదైన, స్టార్ ఆల్ రౌండర్ శామ్ కరాన్ను విడుదల చేసింది. ఈ క్రమంలో పంజాబ్ జట్టుకు ఆల్రౌండర్ అవసరం తప్పనిసరి. ఇంగ్లండ్కు చెందిన క్రిస్ వోక్స్, డేవిడ్ విల్లీ, ఆఫ్ఘనిస్తాన్కు చెందిన అజ్మతుల్లా ఒమర్జాయ్ లేదా ఆస్ట్రేలియాకు చెందిన పాట్ కమిన్స్లను దక్కించుకునే అవకాశం ఉంది. పంజాబ్ కింగ్స్ జట్టు షారుక్ ఖాన్ను విడుదల చేసింది. దీంతో పంజాబ్ జట్టుకు ఫినిషర్ తప్పక అవసరం అవుతుంది. ఈ స్థానం కోసం శార్దూల్ ఠాకూర్ ఎంపిక కోసం చూసే అవకాశాలు ఉన్నాయి.

# అతనే ఫ్యూచర్ స్టార్ : అశ్విన్

ఇటీవల కాలంలో భారత జట్టులో చోటు సంపాదించుకున్న ఎంతోమంది యువ ఆటగాళ్ళు ప్రదర్శనతో ఆకట్టుకుంటున్నారు అన్న విషయం తెలిసిందే. ఇక వచ్చిన ఛాన్స్ ని బాగా సద్వినియోగం చేసుకుంటూ తమ స్థానాన్ని జట్టులో సుస్థిరం చేసుకుంటున్నారు ప్లేయర్లు.

ప్రస్తుతం భారత జట్టు అటు సౌత్ఆఫ్రికా పర్యటనలో భాగంగా వన్డే సిరీస్ ఆడుతుంది. ఇక ఈ సిరీస్ లో భాగంగా ఇటీవల జరిగిన మొదటి మ్యాచ్ లో విజయం సాధించింది అని చెప్పాలి. అయితే ఈ ఫస్ట్ మ్యాచ్ తో అటు యువ ఆటగాడు సాయి సుదర్శన్ టీమిండియా తరఫున అరంగేట్రం చేశాడు. ఇక మొదటి మ్యాచ్ లోనే తన ప్రదర్శనతో ఆకట్టుకున్నాడు . 49 బంతుల్లో 53 పరుగులు చేసి హాఫ్ సెంచరీ తో చెలరేగిపోయాడు సాయి సుదర్శన్. ఈ క్రమంలోనే మొదటి మ్యాచ్ లో ఈ యువ ఆటగాడు ప్రదర్శన చూసి ప్రస్తుతం అటు సీనియర్లందరూ కూడా ప్రశంసలు కురిపిస్తున్నారు. ఇదే విషయం గురించి స్పందించిన భారత సీనియర్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్.. ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. మొదటి వన్డే మ్యాచ్ ద్వారా సాయి సుదర్శన్ రూపంలో భారత్కు భవిష్యత్తు స్టార్ దొరికాడు అంటూ చెప్పుకొచ్చాడు. ఇక టీమ్ ఇండియాకు అతడే నెక్స్ట్ బిగ్ థింగ్ అంటూ ప్రశంసలు కురిపించాడు అశ్విన్. నమ్మకం కుదరకపోతే నా వ్యాఖ్యలను రాసి పెట్టుకోండి అంటూ ఒక బలమైన స్టేట్మెంట్ ఇచ్చాడని.. ఈ విషయాన్ని పదేపదే చెబుతున్న రాసి పెట్టుకోండి. ఈ కుర్రాడు ఉన్నత శిఖరాలను అధిరోహిస్తాడు. 2021లో తమిళనాడు ప్రీమియర్



లీగ్ లో అరంగేట్రం చేసినప్పటి నుంచి ఇప్పటివరకు అతను వెనుతిరిగి చూసుకోలేదు. అన్ని దేశవాళి టోర్నీలోనూ సక్సెస్ అయ్యాడు. ఇక ఇప్పుడు వన్డే మ్యాచ్ లోను తానేంటో నిరూపించుకున్నారు. అతనే భవిష్యత్తు సూపర్ స్టార్ అంటూ అశ్విన్ ప్రశంసలు కురిపించాడు. కాగా అశ్విన్ కూడా తమిళనాడుకు చెందిన వాడు గమనార్హం.

# టీమ్ ఇండియా రికార్డులు ఇవే?

గత కొంతకాలం నుంచి భారత జట్టు ఫార్మాట్ తో సంబంధం లేకుండా అదిరిపోయే ప్రదర్శన చేస్తుంది. మొన్నటికి మొన్న అటు ఇండియా వేదికగా జరిగిన వన్డే వరల్డ్ కప్ లో కూడా టీమిండియా ఎంత అద్భుతమైన ప్రస్థానాన్ని కొనసాగించిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఫైనల్ మ్యాచ్లో ఓటమి తప్ప టోర్నీ మొత్తం భారత జట్టు అత్యుత్తమ ప్రతిభ కనబరిచింది అని చెప్పాలి. అయితే ప్రస్తుతం సౌత్ ఆఫ్రికా పర్యటనలో ఉంది టీమిండియా. ఇక సఫారీ గడ్డపై కూడా అదిరిపోయే ప్రదర్శన చేస్తుంది. ఇప్పటికే t 20 సిరీస్ ముగించుకున్న టీమిండియా ఇటీవల వన్డే సిరీస్ ను ప్రారంభించింది. అయితే వన్డే సిరీస్ లో భాగంగా సఫారీ జట్టును వారి సొంత గడ్డమీద ఊహించని షాక్ ఇచ్చింది.

మొదటి మ్యాచ్ లోను విజయం సాధించి శుభారంభం చేసింది. ఇటీవల సౌత్ ఆఫ్రికా, భారత్ మధ్య జరిగిన మొదటి వన్డే మ్యాచ్లో ఇక టీమిండియా బౌలర్లు మెరుపులాంటి బంతులు విసిరి అదరగొట్టేసారు. ఈ క్రమంలోనే సఫారీ జట్టు బ్యాటింగ్ విభాగం మొత్తం పరుగులు చేయడంలో విఫలమై చివరికి పేక మెడల కూలిపోయింది అని చెప్పాలి. ఏకంగా సౌత్ ఆఫ్రికా ను భారత్ 116 పరుగులకే ఆల్ అవుట్ చేసింది. ఇక ఆ తర్వాత స్వల్ప లక్ష్యాన్ని అలవోకగా చేదించింది



టీమిండియా. ఈ క్రమంలోనే ఈ విజయంతో టీమిండియా పలు రికార్డులను బద్దలు కొట్టింది అని చెప్పాలి. వన్డే ఫార్మాట్లో సఫారీలు జట్టు సొంత గడ్డపై చేసిన అతి తక్కువ స్కోరు ఇదే కావడం గమనార్హం. అంతేకాదు బంతులు పరంగా చూసుకుంటే 200 బంతులు తేడాతో ఓటమి కూడా వారికే క్రికెట్ చరిత్రలో రెండు అతిపెద్ద ఓటమి. సౌత్ ఆఫ్రికా పై వన్డే ఫార్మాట్ లో ఐదు వికెట్లు తీసిన తొలి భారత ఫేసర్ గా అర్షదీప్ చరిత్ర సృష్టించాడు. కాగా ఈ ఏడాది భారత బౌలర్లు ఏకంగా 8సార్లు ఐదు వికెట్ల హాల్ సాధించడం గమనార్హం. ఏది ఏమైనా వన్డే ఫార్మాట్లో సీనియర్లు లేకపోయినప్పటికీ కుర్రాళ్ళు మాత్రం అదరగొట్టేస్తున్నారు అని చెప్పాలి.

# ఇక వన్డే సవాల్

### – ఇక వన్డే సవాల్ భారత్, దక్షిణాఫ్రికా తొలి వన్డే నేడు

2023 ప్రపంచకప్ ముగిసింది. సఫారీ సెమీఫైనల్లో, భారత్ ఫైనల్లో పరాజయం చవిచూశాయి. రెండు జట్లూ వరల్డ్కప్ వేదన నుంచి బయటపడలేదు. మరో ప్రపంచకప్కు ఇంకో నాలుగేండ్ల సమయం ఉంది. ఇప్పుడు వన్డే ఫార్మాట్కు పెద్ద ప్రాధాన్యత లేకపోయినా.. ఇరు జట్లు కుర్ర క్రికెటర్లకు అవకాశం కల్పించటం కోసం ఈ సిరీస్ను వేదిక చేసుకుంటున్నాయి. టీ20 సిరీస్ 1–1 సమం కాగా.. వన్డే సిరీస్ను నెగ్గేందుకు ఇరు జట్లు సిద్ధమవుతున్నాయి. జొహనెస్బర్గ్ వాండరర్స్ స్టేడియంలో భారత్, దక్షిణాఫ్రికా తొలి వన్డే పోరు నేడు.

కొత్త కెప్టెన్లు : వన్డే సిరీస్లో ఇరు జట్లకు సారథులు కొత్తవారే. భారత్కు కెఎల్ రాహుల్, దక్షిణాఫ్రికాకు మార్క్రామ్ నాయకత్వం వహిస్తున్నారు. రోహిత్, విరాట్, బుమ్రా, జడేజా లేకుండా భారత్ బరిలోకి దిగుతోంది. తిలక్ వర్మ, రింకూ సింగ్, సంజు శాంసన్లు ఈ ఫార్మాట్లో జట్టులో స్థానం సుస్థిరం చేసుకోవటమే లక్ష్యంగా ఆడుతున్నారు. శ్రేయస్ అయ్యర్, రాహుల్ బ్యాట్తో.. కుల్దీప్, అర్షదీప్, ముకేశ్లు బంతితో కీలకం కానున్నారు. ఇక సఫారీలు సైతం కుర్రాళ్లనే



ఎంచుకుంది. బర్గర్, ముల్దర్, టోనీలు సత్తా చాటేందుకు ఎదురు చూస్తున్నారు. మార్క్రామ్, డెవిడ్ మిల్లర్, క్లాసెన్, మహరాజ్, విలియమ్స్లు సఫారీలకు కీలకం.

సఫారీ టూర్కు షమి దూరం

స్టార్ పేసర్ మహ్మద్ షమి దక్షిణాఫ్రికా పర్యటనకు దూరమయ్యాడు. చీలమండ గాయంతో బాధపడుతున్న షమి ఆశించిన సమయానికి ఫిట్నెస్ సాధించలేదు.

# సాయి సుదర్శన్ అరుదైన రికార్డ్?



ఇటీవల కాలంలో భారత జట్టులో చోటు సంపాదించుకున్న ఎంతో మంది యువ ఆటగాళ్లు.. తమ ఆట తీరుతో ఆకట్టుకుంటున్నారు అన్న విషయం తెలిసిందే. దేశవాళి క్రికెట్లో మెరుగైన ప్రదర్శన చేసి ఇక టీమిండియాలోకి వస్తున్న ప్లేయర్లు అంతర్జాతీయ క్రికెట్ లో కూడా ఎలాంటి ఒత్తిడి లేకుండానే ప్రదర్శన చేయగలుగు తున్నారు. అయితే ఇటీవలే సౌత్ ఆఫ్రికా తో జరుగుతున్న వన్డే సిరీస్ లో భాగంగా మొదటి వన్డే మ్యాచ్లో భారత జట్టులోకి అరంగేట్రం చేసిన సాయి సుదర్శన్.. తన బ్యాటింగ్ తో ఆకట్టుకున్నాడు. ఓపెనర్ గా బరిలోకి దిగి మంచి ప్రదర్శన చేశాడు అని చెప్పాలి..43 బంతుల్లో 9 బౌండరీల సహాయంతో 55 పరుగులు చేశాడు సాయి సుదర్శన్. సఫారీలు నిర్దేశించిన 117 పరుగుల లక్ష్య చేదనలో సాయి సుదర్శన్ శ్రేయస్ అయ్యర్ తో కలిసి రెండో వికెట్ కి 88 పరుగులు జోడించి టీమిండియా ఈజీగా విక్టరీ సాధించడంలో కీలక పాత్ర వహించాడు అని చెప్పాలి. అంతర్జాతీయ క్రికెట్లో అతనికి మొదటి మ్యాచ్ అయినప్పటికీ..

తడబడకుండా అరంగేట్రం మ్యాచ్లోనే అర్ధ సెంచరీ చేశాడు. ఈ క్రమంలోనే సాయి సుదర్శన్ ఒక అరుదైన రికార్డును కూడా తన పేరుతో లికించుకున్నాడు. టీమిండియా తరఫున ఆడిన తొలి వన్డే మ్యాచ్ లోనే హాఫ్ సెంచరీ సాధించిన వారిలో 17వ బ్యాట్స్మెన్ గా నిలిచాడు సాయి సుదర్శన్. ఇక ఓపెనర్ గా ఇలా టీమిండియా తరఫున మొదటి మ్యాచ్ లోనే హాఫ్ సెంచరీ చేసిన నాలుగో ఆటగాడిగా నిలిచాడు. గతంలో రాబిన్ ఉతప్ప, కేఎల్ రాహుల్, రియాజ్ లు ఆడిన తొలి వన్ డే లోనే ఓపెనర్లుగా 50 ప్లస్ స్కోర్ చేశారు. ఇక ఇప్పుడు ఈ జాబితాలో ఈ తమిళనాడుకు చెందిన యంగ్ సెన్సేషన్ బ్యాట్స్మెన్ కూడా చెలరేగిపోయాడు. గత కొంతకాలం నుంచి దేశవాళీ టోర్నీలలో మంచి ప్రదర్శన చేస్తున్న సాయి సుదర్శన్.. ఇక ఇటీవలే ఐపీఎల్లో గుజరాత్ టైటాన్స్ తరఫున కూడా అదరగొట్టి అందరి చూపును తన వైపుకు తిప్పుకున్నాడు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**